ప్రజాశక్తి

బుధవారం 22 అక్టోబర్ 2025 8 పేజీలు





గుంటూరు పల్నాడు

రోడ్లు..అన్నీ గుంతలు



పెదపరిమి-తుళ్లూరు మార్గం

- రాజధానికి వెళ్లాలంటే ఫీట్లు
- సిఎం ఆదేశించినా, అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రస్తావించినా స్పందించని అధికారులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో రహదారులు అధ్వానంగా మారుతున్నాయి. గుంతలు లేని రోడ్లు ఉండరాదన్న సిఎం ఆదేశాలు అమలు కావడం లేదు. కొన్ని ప్రాంతాల్లో రోడ్లు గుంతలు, గోతులుగా మారుతున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో కిలో మీటర్ల పొడవున రోడ్లు దెబ్బతిన్నా అధికారులు పట్టీపట్టనట్టు వ్యవహరిస్తున్నారు. కనీసం వాహనాల రాకపోకలకు గోతులు కూడా పూడ్చటం లేదు. పలు గ్రామాల్లో రోడ్లు కోసుకుపోయి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

ప్రధానంగా రాజధాని ప్రాంతానికి వెళ్లేందుకు పెదపరిమి నుంచి వెలగపూడి మధ్య రోడ్డు భారీగా గుంతలు పడి పొలాలను తలపిస్తున్నాయి. గుంటూరు నుంచి రాయపూడి మధ్య రోడ్డు బాగాలేదని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ గత నెలలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించి నెల దాటినా అధికారుల్లో చలనం లేదు. ఈ మార్గంలో నిత్యం ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల సచివాలయం ఉద్యోగులు ప్రయాణిస్తుంటారు. ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణిస్తున్న ఉద్యోగులు, సాధారణ ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సచివాలయానికి వెళ్లేందుకు నాలుగు చక్రాల వాహనదారులు సైతం నరకం అనుభవిస్తున్నారు. వాహనాలు దెబ్బతింటున్నాయని వారు వాపోతున్నారు. గోతులు, గుంతలతో రాజధానికి వెళ్లి రావడానికి ఇబ్బందులు పడుతున్నామని పలువురు ఉద్యోగులు వాపోతున్నారు.

తాడికొండ-రాయపూడి, తెనాలి-సిరిపురం, దుగ్గిరాల-పెదపాలెం, మంగళగిరి-రాయపూడి, దుగ్గిరాల-నంబూరు,

▶ 2లో





నరసరావుపేట, గుంటూరులో నివాళులర్పిస్తున్న కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే తదితరులు

పోలీస్ అమరవీరులకు నివాళులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి, పల్నాడు జిల్లా

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినంలో భాగంగా మంగళవారం గుంటూరు, పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఘన నివాళులర్పించారు. గుంటూరులోని నగరంపాలెం పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు, నగర ప్రముఖులు నివాళుర్పించారు. తొలుత స్మారక స్తూపం వద్ద ఎస్‌పి వకుల్ జిందాల్ పుష్పగుచ్ఛం ఉంచి సెల్యూట్ చేశారు. సమాజ రక్షణ, ప్రజా శ్రేయస్సు మరియు దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల వీరోచిత త్యాగాలను మనం ఎప్పటికీ మరువలేమని శ్లాఘించారు. ఎండ, వాన, రాత్రి, పగలు అనే తేడా లేకుండా ప్రజల భద్రత కోసం కృషి చేస్తున్న ప్రతి పోలీస్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. నరసరావుపేటలోని పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎస్పీ

▶ 2లో

ఉచిత ఇసుకకు 'గండి'

ట్రాక్టర్లు వెళ్లకుండా మార్గాన్ని తవ్వించిన వైనం

ప్రజాశక్తి - అచ్చంపేట

ప్రభుత్వం ప్రకటించిన ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రవిబాబు డిమాండ్ చేశారు. మండలంలోని కొత్తపల్లి ఇసుక రీచ్‌లో ఉచిత ఇసుక విధానాన్ని ఆటంకపరుస్తున్నారని ట్రాక్టర్ డ్రైవర్లు, ఇసుక కార్మికులు తమకు సమాచారం

▶ 2లో



మార్గానికి గండి కొట్టడంతో నిలిచిపోయిన ఇసుక ట్రాక్టర్లు

ట్రంప్ చిత్రపటాల దహనం

5వ పేజీ

8లో



బిల్లుల కోసం వీధుల్లోకి వైద్యులు

ప్రభుత్వం స్పందించకుంటే చలో విజయవాడ

కౌల్దార్లను విస్మరించిన కూటమి ప్రభుత్వం

- ఇప్పటికీ అందని 'అన్నదాత సుఖీభవ' సాయం
- సమస్యల పరిష్కారానికి ఉద్యమ కార్యాచరణపై 29న పల్నాడు జిల్లా మహాసభ : కౌలురైతు సంఘం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అప్పుల ఊపిలో కొట్టుమిట్టాడుతున్న కౌలురైతుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం అందించాలని, కేరళ తరహా రుణవిమోచన చట్టం అమలు చేయాలని ఏపి కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.రామారావు, వై.రాధాకృష్ణ డిమాండ్ చేశారు. నరసరావుపేటలోని

▶ 2లో



నూతన ఉపాధ్యాయులకు యుటిఎఫ్ సన్మానం

ప్రజాశక్తి - దాచేపల్లి

డీఎస్సీ ద్వారా మండలంలో వివిధ పాఠశాలల్లో నియమితులైన నూతన ఉపాధ్యాయులను యూటిఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం సత్కరించారు. డైరీ ఎన్ఎంఎంఎస్ మోడల్ బూక్‌లెట్‌ను అందించారు. యుటిఎఫ్ పల్నాడు జిల్లా కార్యదరిక్శ వి.నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే యుటిఎఫ్ లక్ష్యమని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుందని చెప్పారు. నాయకులు ఆనంద్ కుమార్, రాజారావు, నాగెండ్ల యేషయ్య, సీనియర్ నాయకులు మోజేష్, వెంకట్రావు, అబ్దుల్లావలి, మస్తాన్వలి, నాగుల్ మీరా, రత్నకుమారి, సుబ్బరావమ్మ, స్వరూపదేవి, రాజ్యలక్ష్మి, వాసు, రాంబాబు పాల్గొన్నారు.



నూతనంగా కార్యవర్గ సభ్యులతో సుద్దపల్లి నాగరాజు

మాస్ రాష్ట్ర అధ్యక్షునిగా కూచిపూడి మోహన్

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : మాదిగల అభ్యున్నతితో పాటు దళితవర్గాల సంక్షేమానికి బాసటగా నిలుస్తామని మాదిగ అభివృద్ధి సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు సుద్దపల్లి నాగరాజు అన్నారు. మాస్ 4వ వార్షికోత్సవాన్ని మహాత్మాగాంధీ మున్సిపల్ కాంప్లెక్స్‌లోని మాస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కమిటీని నాగరాజు ప్రకటించారు. అధ్యక్షులుగా కూచిపూడి మోహన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొక్కిలగడ్డ సునీల్, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్‌గా కోట్ల దిలీప్, జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులుగా ఉన్నం భూషణం, జిల్లా అధ్యక్షులుగా లింగాల రమేష్, నియోజకవర్గ అధ్యక్షుడిగా రావూరి సతీష్‌ను నియమించినట్లు తెలిపారు. యు.సన్నీ, టి.శ్రీధర్, కె.ఉదయ్, ఆర్.వినయ్, టి.చందు, ఎస్.రమేష్ పాల్గొన్నారు.

పోలీసు అమరవీరులకు నివాళులు

ప్రజాశక్తి- పెదనందిపాడు : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం పెదనందిపాడు పోలీస్ స్టేషన్లో ఎస్సై ఎ.మధు పవన్ ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులు అర్పించారు. ప్రజాస్వామ్యం, సమాజ పరిరక్షణకు పోరాడి ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి అన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ శౌరి, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. గుంటూరులో జరిగిన కార్యక్రమంలో రిటైర్డ్ ఏఎస్పి కాళహస్తి సత్యనారాయణ, మాజీ డిఎస్పి కేవీ నారాయణరావు నివాళులర్పించారు.

గ్యార్మీ పండుగ సందర్భంగా అన్నదానం

ప్రజాశక్తి- తాడేపల్లి : నులకపేటలో గ్యార్మీ పండుగ ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించగా హిందువులు, ముస్లిములు హాజరయ్యారు. ఈ సందర్భంగా 3 వేల మందికి అన్నదానం చేసారు. ముఖ్య అతిధులుగా కొండపల్లి ఆస్థాన పీఠాధిపతులు హాజరత్ సయ్యద్ షాబ్ ఖార్ హాజరై మాట్లాడుతూ ఐకమత్యానికి నిదర్శనం గ్యార్మీ పండుగ అని చెప్పారు. ఇతరుల పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఘోసపక్ కమిటీ సభ్యులు ఎమ్‌డి గోరెబాబు, ఎమ్‌డి.ఇర్ఫాన్, షేక్ నాగుల్ మీరా, షేక్ సైదా, ఎమాథన్, షేక్ బాషా, ఎమ్‌డి.షాఫి పాల్గొన్నారు.



మహిళల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో మహిళల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో ముందుకు వెళు_న్నామని, ప్రతి మంగళవారం 'మహిళా గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే గల్లా మాధవి తెలిపారు. మంగళవారం గుంటూరు తన కార్యాలయంలో మహిళల నుండి వినతి పత్రాలు స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా కోబాల్డ్‌పేట 6వ లైన్‌లో పీకల వాగు మీద అక్రమంగా ఇల్లు నిర్మించుకోవటం వల్ల మురుగునీరు ప్రవాహానికి అడ్డంకిగా మారి మురుగు నీరు తమ ఇళ్ళలోకి చేరుతోందని పలువురు వినతిపత్రం అందజేశారు. తమకు ఇప్పటి వరకు పింఛన్లులేవని, వెంటనే మంజూరు చేయాలని వికలాంగులు కోరారు. కన్నావారితోటలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని స్థానిక మహిళలు కోరారు.



మహిళల నుంచి వినతులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మాధవి

ఆషా అనే మహిళా తానూ సైబర్ నేరగాళ్ల బారిన పడి సుమారు రూ. 60 వేలు మోసపోయానని, కొంతమంది తమ వద్ద తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వటం లేదని వినతి పత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు.

24న ఎన్ఆర్ఐ కాలేజీలో సాంకేతిక సదస్సు



మీడియాతో మాట్లాడుతున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఇంజినీరింగ్ విద్య, కంప్యూటర్ సైన్సులో వస్తున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు ఈనెల 24న మేడికొండూరు మండలం విశదల ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాలలో సాంకేతిక సదస్సు నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెలిపారు. గుంటూరులోని తన కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సదస్సుకు మైక్రోసాఫ్ట్ ప్రతినిధి రాజీవ్ కుమార్ ముఖ్య అతిథిగా వస్తున్నారని తెలిపారు. కృత్రిమ మేధ, డేటా సైన్స్ వంటి ఆధునిక అంశాలపై సదస్సులో చర్చ జరగనుందన్నారు. ఇంజినీరింగ్ విద్యలో చేపట్టాల్సిన మార్పులు, విద్యార్థులకు నేర్పాల్సిన అంశాలపై చర్చ ఉంటుందన్నారు. ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యాల సంఘం నాయకులు కోయ సుబ్బారావు మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యలో అంతర్జాతీయంగా వస్తున్న మార్పులను స్వాగతించాలన్నారు. ఈ దిశగా మైక్రోసాఫ్ట్ ఇండియా సంస్థ ముందుకు వస్తుందన్నారు. సాంకేతికమార్పులపై ఎప్పటికప్పుడు చర్చ జరగాలని,, అవగాహన పెరగాలని అన్నారు. ఉన్నత విద్యా మండలితో పాటు జేఎన్టీయు ఉన్నతాధికారులు ఈ సదస్సుకు వస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ఇంజనీరింగ్ కళాశాల నుంచి ప్రతినిధులు వస్తారన్నారు.



1, 2 తేదీల్లో రజక వృత్తిదారుల చైతన్య తరగతులు

ప్రజాశక్తి - తెనాలి

రజక వృత్తిదారుల రాష్ట్ర చైతన్య తరగతులు జయప్రదం చేయాలని సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి ఫణిదపు కోటేశ్వరరావు కోరారు. ఈ మేరకు కరపత్రాలను కరపత్రాలను స్థానిక చిట్యాల ఐలమ్మ పార్క్ ఐతానగర్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ వచ్చేనెల 1, 2 తేదీల్లో నెల్లూరులోని జక్కా వెంకయ్య భవన్లో తరగతులు జరుగుతాయని, వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వం ఇచ్చిన హామీలు, అమలుకు కార్యాచరణపై శిక్షణ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సిహెచ్.బుచ్చి బాబు, ఎన్.వెంకటేశ్వర్లు, బి.చెంచయ్య, ఎస్.వెంకటేశ్వరరావు, ఎం.నాగమల్లేశ్వరరావు, ఎం.రమణయ్య, ఎం.శ్రీనివాసరావు, కె.సాయిబాబు పాల్గొన్నారు.

కష్టపడి చదివే వారికి ఎల్లప్పుడూ ప్రోత్సాహం

ప్రజాశక్తి - దుగ్గిరాల

కష్టపడి చదివే విద్యార్థులకు అన్నివేళల ప్రోత్సాహం ఉంటుందని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు వల్లూరు నరసింహారావు అన్నారు. దీపావళి సందర్భంగా మంత్రి నారా లోకేష్ అందజేసిన దుప్పట్లను సోమవారం స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో వార్డెన్ జి.పూర్ణప్రసాద్ పాల్గొన్నారు.



కౌల్దార్లను విస్మరించిన కూటమి ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

పల్నాడు విజ్ఞాన కేంద్రంలో మంగళవారం వారు విలేకర్లతో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అమలు చేసిన కౌలు రైతుల చట్టం దుర్మార్గమైందని, అధికారంలోకి రాగానే మార్పులు చేసి కొత్త చట్టాన్ని తెస్తామని కూటమి చెప్పిందని, పభుత్వ పథకాలు అమలు చేస్తామని, వడ్డీ లేని రుణాలిస్తామని హామీ ఇచ్చి ముసాయిదాకే పరిమితం చేసిందని విమర్శించారు. కౌలురైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అక్టోబర్‌లో ఇస్తామని చెప్పినా ఇప్పటికీ విధివిధానాలు ప్రకటించలేదని, రైతు సంఘాల ప్రతినిధులతో చర్చలూ జరపలేదని అన్నారు. గతంలో జెఎల్‌జి గ్రూపులకు భూ యజమాని తీసుకున్న రుణంతో సంబంధం లేకుండా ఐదుగురి గ్రూపునకు రూ.5 లక్షల రుణమిచ్చేవారని, ఇప్పుడు అదీ అమలుకాక ప్రైవేటు వడ్డీలకు అప్పులు తెచ్చి పంటలేయాల్సి వస్తోందని అన్నారు. ఏ పంటకూ మద్దతు ధర అమలు కావడం లేదని, వ్యవసాయ రంగానికి నిధులు తగ్గిస్తున్నారని చెప్పారు. దేవుడి మాన్యం భూములు సాగు చేస్తున్న కౌలు రైతులకు కూడా పెట్టుబడి సహాయం, పంట రుణాలు మంజూరు చేయాలని కోరారు.

29న యడ్లపాడులో కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా మహాసభ

మండల కేంద్రమైన యడ్లపాడులో ఈనెల 29న నిర్వఇంచే కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా 4వ మహాసభను జయప్రదం చేయాలని రామారావు, రాధాకృష్ణ కోరారు. కౌలు రైతుల సమస్యలపై మహాసభలో చర్చించడంతో పాటు, ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తామని, నూతన కమిటీని ఎన్నుకుంటామని తెలిపారు.



చిగురు ఆశ్రమంలో నారా భువనేశ్వరి

ప్రజాశక్తి- తాడేపల్లి : కరకట్టపై గల చిగురు ఆశ్రమంలో అనాథ బాలబాలికలతో కలిసి నారా భువనేశ్వరి దీపావళి చేసుకున్నారు. పిల్లలతో కలిసి టపాసులు కాల్చారు. వారికి భోజనం వడ్డించిన ఆమె పిల్లలతో గడపటం తనకెంతో సంతోషంగా ఉందని చెప్పారు.

రోడ్లు..అన్నీ గుంతలు

(మొదటి పేజీ తరువాయి)

చేబ్రోలు-ముట్లూరు రోడ్డు బాగా దెబ్బతిన్నాయి. ఇన్నర్ రింగ్‌రోడ్డులో భాగంగా నల్లపాడు నుంచి చిలకలూరిపేట బైపాస్‌కు వెళ్లే మార్గం బాగా దెబ్బతింది. వర్షాలతో పెద్ద ఎత్తున నీరు నిలిచి ఎక్కడ గుంత ఉందో.. ఎక్కడ గొయ్యి ఉందో తెలియక ప్రమాదాలకు అవకాశం ఏర్పడుతోంది. గుంటూరు నగరంలోని పలు ప్రాంతాల్లో కూడా రోడ్లు బాగా దెబ్బతిన్నాయి. ఇటీవల భారీ వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయని అధికారులు చెబుతున్నారు. కొత్తగా నిర్మించిన రోడ్లు సైతం కొద్ది రోజులకే దెబ్బతింటున్నాయి. కంకరగుంట నుంచి కోబాల్టుపేట-బృందావన్ గార్డెన్స్ రోడ్డు వేసిన కొద్ది రోజులకే పాడైంది. గుంటూరులోని పలు ప్రాంతాల్లో రోడ్లు బాగా దెబ్బతినడం వల్ల వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. బ్రాడీపేట నాలుగు లైను 20వ అడ్డురోడ్డు నుంచి 14వ అడ్డురోడ్డు వరకు దెబ్బతింది. అయితే ఇప్పుడు రోడ్లు వేస్తే వర్షాలకు మళ్లీ పాడుతుందని, వర్షాకాలం పూర్తిగా ముగిసే వరకు ఈ కష్టాలు తప్పవని అర్ అండ్ బి అధికారులు అంటున్నారు.

ఉచిత ఇసుకకు 'గండి'

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వగా పరిశీలించామని, ఇసుక లోడుతో ఉన్న సుమారు 20 ట్రాక్టర్లను రీచ్‌లో నుంచి బయటికి రానికుండా కొందరు దారికి పొక్లెయినర్లతో గండిగొట్టారని చెప్పారు. రాత్రి సమయాల్లో ఇసుక లారీలకు లోడింగ్ చేస్తున్నారని, ఉదయాన్నే వచ్చిన తమను ట్రాక్టర్లకు లోడింగ్ చేయనీయకుండా కొన్ని రోజులుగా ఇబ్బందులు పెడుతున్నట్లు ఇసుక కార్మికులు చెప్పారన్నారు. ఈ చర్యలు మానుకోకుంటే పోలీసులు, ఇతర అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. దీనిపై తహశీల్దార్, పోలీసులు స్పందించాలని, రోడ్డుకు గండి కొట్టిన పొక్లెయినర్ డ్రైవర్‌పైన, అతనితో ఈ పని చేయించిన వారిపైన కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రీచ్‌ను పరిశీలించిన వారిలో సిపిఎం నాయకులు టి.హనుమంతరావు, ఆర్.వెంకటేశ్వర్లు, కెకె.రెడ్డి ఉన్నారు.

పోలీస్ అమరవీరులకు నివాళులు

(మొదటి పేజీ తరువాయి)

బి.కృష్ణారావు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీసు అమరవీరులకు ప్రతి ఒక్కరూ నివాళులర్పించాలన్నారు. ధైర్యం, నిబద్ధత అకింతభావం వల్ల సురక్షితమైన, మెరుగైన సమాజం నిర్మితమవుతుందని చెప్పారు. ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో పోలీసులు సేవలు అనిర్వచనీయమని, పోలీస్ వ్యవస్థ లేని సమాజాన్ని ఊహించలేమని అన్నారు. దేశ సరిహద్దుల్లో సైనికులు దేశంలో పోలీసులు నిత్యం పహారాకాస్తున్నారని చెప్పారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా వీర మరణం పొందిన ఒక ఎస్ఐ, 8 మంది పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులను సత్కరించారు. గుంటూరు కార్యక్రమంలో అదనపు ఎస్‌పిలు జి.వి. రమణమూర్తి, ఎ.హనుమంతు, డిఎస్‌పిలు బి.శ్రీనివాసరావు, అరవింద్, ఏడుకొండలరెడ్డి, అజీజ్, సిఐలు ఎ.శ్రీనివాస్, కిషోర్, వీరయ్య చౌదరి, సింగయ్య, సురేష్, శ్రీహరిరెడ్డి, శివరామకృష్ణ, నరసరావుపేట కార్యక్రమంలో అదనపు ఎస్.పి జెవి సంతోష్, ఎఆర్ అడిషనల్ ఎస్‌పి వి.సత్తిరాజు, సత్తెనపల్లి డీఎస్పీలు ఎం.హనుమంతరావు, సి.వెంకట్రావు, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

నకిలీ బంగారం అమ్మిన కేసులో ఇద్దరు అరెస్టు



సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి అరవింద్



పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు, నకిలీ బంగారు ముక్కలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తవ్వకాల్లో దొరికిందని చెప్పి నకిలీ బంగారం అమ్మి, మోసం చేసిన కర్ణాటకకు చెందిన ఇద్దరు వ్యక్తులను స్థానిక అరండల్‌పేట పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. స్థానిక అరండల్‌పేట పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్‌పి అరవింద్ మాట్లాడారు. నిందితుల నుంచి రూ.7 లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. రాంగ్ కాల్ చేసి గుంటూరుకు చెందిన భార్యభర్తలను నమ్మించి నకిలీ బంగారం విక్రయించిన ఐదుగురు సభ్యులు గల ముఠా రాగి - జింక్ మిశ్రమంతో కూడిన అర కిలో నకిలీ బంగారు ముక్కలను ఇచ్చి రూ.12 లక్షలు కాజేశారు. గుంటూరుకే చెందిన మరొక జంటను మోసం చేయడానికి ప్రయత్నించే క్రమంలో ముఠాలోనీ ఇద్దరినీ అదుపులోకి తీసుకుని అరెస్టు చేశామని డిఎస్‌పి అరవింద్ తెలిపారు. పరారీలో ఉన్న మిగిలిన ముగ్గురు వ్యక్తులను త్వరలో అరెస్టు చేస్తామని ఆయన వెల్లడించారు. స్థానిక కొరిటపాడుకు చెందిన దంపతులను కర్నాటకలోని బళ్లారి జిల్లా, తిమ్మాలాపురం గ్రామం విట్లాపురం పంచాయతీకి చెందిన ఐదుగురు వ్యక్తులు ఒక బృందంగా ఏర్పడి, రాంగ్ కాల్ చేసి తమ వద్ద తవ్వకాల్లో దొరికిన బంగారం ఉందని, తక్కువ రేటుకు విక్రయిస్తామని నమ్మించి, నెలరోజుల పాటు బాధితులతో మాటలు కలిపారు. మొదటగా చిన్న బంగారుముక్కతో నమ్మించారు. తర్వాత దంపతులను బళ్లారి పిలిపించుకుని అక్కడ వారి నుండి రూ.12లక్షలు తీసుకుని వారికి రాగి-జింక్ మిశ్రమంతో కూడిన అరకిలో నకిలీ బంగారు ముక్కలను ఇచ్చారు. ఇంటికి వచ్చిన బాధితులు వాటిని పరీక్షించుకోగా అవి నకిలీ బంగారంగా గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటికే నిందితులు ఫోన్లు స్విచ్ ఆఫ్ చేశారని తెలిపారు. పోలీసులు ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను పట్టు కున్నారు. నిందితులను చాకచక్యంగా అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన అరండల్‌పేట సిఐ ఆరోగ్య రాజుని, ఎస్ఐ ఎం.సుబ్బారావుని, కానిస్టేబుళ్లు డేవిడ్, ఉమా మహేశ్వరరావును డిఎస్‌పి అరవింద్ అభినందించారు.

వేర్వేరు సంఘటనల్లో ఇద్దరు దుర్మరణం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్



అహ్మద్ బాషా (ఫైల్)

ప్రమాదవశాత్తు రైలు ఢీకొని వ్యక్తి మృతి దుర్మరణం చెందాడు. సత్తెనపల్లి మండలం పాకాలపాడు గ్రామానికి చెందిన షేక్ అహ్మద్ బాషా (39) సోమవారం సాయంత్రం లెనిన్ నగర సమీపంలో పట్టాలు దాటుతుండగా నర్సాపూర్ నుండి మైసూరు వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు పాకాలపాడు గ్రామంలో పరదా పట్టలు కుడుతూ జీవనం సాగిస్తున్నాడు. భార్య అల్లాబీ ఫిర్యాదు మేరకు నడికూడి రైల్వే పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. పోస్ట్‌మార్టమ్ అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

ద్విచక్రవాహనంపై వెళుతున్న బోరుపాలెంకు చెందిన తురిటి గోపి(35)అనే వ్యక్తిని టిప్పర్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మంగళవారం దొండపాడు గ్రామంలో సీడ్ యాక్సెస్ రోడ్డుపై ఈ-3-16 జంక్షన్ వద్ద ప్రమాదం జరిగింది. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు విచారణ చేపట్టారు.

తండ్రి అంత్యక్రియలకు ససేమిరా

పోలీసుల జోక్యంతో పూర్తి

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి



ఆంజనేయులు మృతదేహం

పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం పాత సొలసలో అమానవీయ ఘటన చోటు చేసుకుంది. తండ్రి మృతదేహానికి అంత్యక్రియలకు నిర్వహించని కన్నబిడ్డల ఉదంతం ఇది. ఆస్తి పంపకాల నేపథ్యంలో కుమారులు, కుమార్తెల మధ్య తలెత్తిన వివాదం తీవ్రరూపం దాల్చింది. మూడు రోజుల కిందట తండ్రి గువ్వల పెద్ద ఆంజనేయులు (80) అనారోగ్యంతో మృతి చెందారు. దహన సంస్కారాలు నిర్వహించేందుకు ఇద్దరు కుమారులు నిరాకరించారు. మూడు రోజులపాటు ఇంటి ముందే ఆంజనేయులు మృత దేహాన్ని పెట్టారు. చివరకు పోలీసుల జోక్యంతో మంగళవారం కుటుంబ సభ్యులు. అంత్యక్రియలు నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పట్టణ శివారు ప్రాంతం రాయవరం జంక్షన్ వద్ద సోమ వారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. దుర్గి నుండి మాచర్ల వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్న కొత్తూరు కళ్యాణ చక్రవర్తి (29)ని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి పోవడంతో, కళ్యాణ్ చక్రవర్తి సంఘటనా స్థలంలోనే చనిపోయాడు. పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు ప్రాంతానికి చెందిన కళ్యాణ్ చక్రవర్తి మొక్కజొన్న సీడ్ విక్ర యించే సంస్థలో పని చేస్తాడు. సంస్థ ఆఫీస్ మాచర్ల లో ఉన్నది. ఆఫీస్ పని మీదే దుర్గి వెళ్లి మాచర్లకు తిరిగి వస్తుండగా ఈ సంఘటన జరి గింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. మాచర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనధికార మద్యం విక్రయంపై కేసు

ప్రజాశక్తి - తెనాలి

అనధికారకంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై ఎక్సైజ్ అధికారులు కేసు నమోదు చేశారు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం మండలంలోని సోమసుందర పాలెం గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారంతో ఎక్సైజ్ ఎస్ఐ ఫణికుమార్, సిబ్బంది మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. గ్రామానికి చెందిన ఉయ్యూరు శంకర్ మద్యం విక్రయిస్తున్నట్లు గుర్తించి అతని నుంచి 13 మద్యం సీసాలను స్వాధీన పర్చుకుని కేసు నమోదు చేశారు.



కోటి సంతకాల సేకరణలో వైసిపి నాయకులు

వైసిపి కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - వెల్దుర్తి

మాచర్ల నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామక్రిష్ణ రెడ్డి పిలుపు మేరకు మంగళవారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు కార్యక్రమం వెల్దుర్తి మండలం ఎర్రబాలెం గ్రామంలో చేపట్టారు. వైసిపి నాయకులు రాయంకుల గోపాలరావు ఎంపిపి గోను గుంట్ల బ్రహ్మయ్య తోట కోటేశ్వరరావు, ఆవుల సిద్ధయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, గంధం కొండలు, మొగిలి చంద్రయ్య, గంధం రాం బాబు, రాయింకుల కోటేశ్వరరావు, ర్యాంకుల పూర్ణయ్య, ఆవుల అవర్ లింగేశ్వర రావు, రాయ కుల నాగేశ్వరరావు, రాయింకుల వెంకటేశ్వర్లు, రాయింకుల మల్లయ్య, గంధం వెంకట్రావు, మంగ్లీ హనుమయ్య, బొజ్జ భాయ్, వెంకటరావు, పిన్నయ్య పాల్గొన్నారు.



సంస్మరణ సభలో మాట్లాడుతున్న రవిబాబు

తుడుం కృష్ణ సంస్మరణ సభ

ప్రజాశక్తి - అమరావతి

ఎన్ని కష్టాలు వచ్చిన ఎర్రజెండానే పట్టుకుని నడిచిన వ్యక్తి తుడుం కృష్ణ అని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రవిబాబు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన కృష్ణ సంస్మరణ సభలో ఆయన మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించి కుటుంబ పోషణ కోసం రిక్షా నడుపుకుంటూ రిక్షా కార్మికులు సమస్యలపై పనిచేసేవారని తెలిపారు. ప్రతి మేడే రోజు ఎర్రజెండాలతో రిక్షా ర్యాలీ నిర్వహించేవారని గుర్తు చేశారు. సిపిఎం అమరావతి కార్యదర్శి బి సూరిబాబు మాట్లాడుతూ కృష్ణ 1998 నుండి సిపిఎం సభ్యత్వం తీసుకొని పార్టీ ఇచ్చే ప్రజా కార్యక్రమాల్లో ముందుండి రిక్షాకి ఎర్రజెండా కట్టుకొని నడిచే వారని అన్నారు. చదువు లేకపోయినా నమ్ముకున్న ఎర్ర జెండా ఆశయాలు కోసం తుదిశ్వాస వరకు సిపిఎం సభ్యులుగా కొనసాగారని అన్నారు. వారి లేని లోటు అమరావతి సిపిఎం శాఖకు తీరని లోటని తెలిపారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు ముందుగా కృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సభకు కే.యెషయా అధ్యక్ష వహించారు. సయ్యద్ బహుదేనువల్లి శంగార పార్టీ రాజ కుమార్ టి.లక్ష్మణ్ నందూరు వెంకటేశ్వరరాజు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

30 వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పురపాలక సంఘం పరిధిలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ డి. వేణు బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23 నుండి 30వ తేదీ వరకు రైల్వేగేట్ వద్ద ఉన్న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, పిడబ్ల్యూడీ కాలనీలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కడియార స్తంభం వద్ద ప్రాథమికోన్నత పాఠశాలలో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 30వ తేదీ వరకు జరిగే ప్రత్యేక క్యాంపుల్లో అందించే ఆధార్ సంబంధిత సేవలను పట్టణ ప్రజలు ఉపయోగించుకోవాలని ప్రకటనలో కోరారు.

అమలులోకి ఎన్టీఆర్ కళ్యాణలక్ష్మీ పథకం

ప్రజాశక్తి - విజయపురిసౌత్ (రెంటచింతల)

పొదుపు మహిళలకు వెన్నుదన్నుగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం వారి పిల్లలకు చదువుతో పాటు వివాహా నికి ఎన్టీఆర్ కళ్యాణలక్ష్మీ పథకం అమలులోకి తెచ్చిందని డిఆర్డిఏ సీఆర్పి త్రివేణి చెప్పారు. సీఆర్పీలు, డ్వాక్రా గ్రూపు సభ్యులకు మన డబ్బులు మనలెక్కలు అనే అంశంపై నిర్వహి స్తున్న శిక్షణా తరగతుల్లో మొదటి రోజైన మంగళవారం ఆమె మాట్లాడుతూ యాప్ డౌన్‌లోడ్ చేసుకుంటే ఖచ్చితత్వాన్ని తెలుసుకోవచ్చన్నారు. మన డబ్బులు మన లెక్కల యాప్‌తో అవినీతిని పూర్తి స్థాయిలో అరికట్టవచ్చన్నారు. సీసీ దాసు, వీరకుమారి, స్త్రీనిధి మేనేజర్ అనూష, వివోఏలు పాల్గొన్నారు.

పేద బ్రాహ్మణులకు బియ్యం పంపిణీ

ప్రజాశక్తి - వినుకొండ

విశ్రాంత ఉపాధ్యాయులు, బ్రాహ్మణ పెద్దలు సి.హెచ్. రఘు మాస్టారు ఆధ్వర్యంలో విద్యానగర్ లోని వారి ఇంటి వద్ద నాలుగు పేద బ్రాహ్మణ కుటుంబాలకు బియ్యం వితరణ చేశారు. చింతలచెర్వు రఘు, సిహెచ్. సుబ్బారావు, అచ్యుతన మురళి క్రిష్ణ, ఎస్.మల్లికార్జున శాస్త్రి సహకరించారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ గతంలో బ్రాహ్మణు లు అపరకర్మములు చేసుకునేందుకు ప్రభుత్వచీఫ్ విప్ జీవి ఆంజనేయులు, మక్కెన మల్లికార్జునరావు అద్దె ప్రాతిపదికన ఎన్ఎస్పి వారి స్థలాన్ని బ్రాహ్మణ సేవాసమితికి కేటాయించారనీ, ఆ స్థలాన్ని శాశ్వత ప్రాతి పదికన బ్రాహ్మణులకు కేటాయించాలని కోరారు. జి.రమణారావు, సి. భద్రయ్య, బి. సుబ్రహ్మ ణ్యం, జి.మాధవరావు, బి. రవికుమార్, డి.నాగేశ్వరరావు, రవికుమార్, ఏ.వెంకటేశ్వరరావు, జి.నరేష్ పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారంలో తీవ్ర అలసత్వం

ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, అధికారులకు విన్నవించినా స్పందించని వైనం

మొక్కుబడిగా వచ్చి ముఖం చాటేసిన ఆర్‌డబ్ల్యూఎస్ ఏఇ

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రొంపిచర్ల గ్రామస్తులు



కాలువ నీళ్లు వస్తున్నా నిండని చెరువు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మాగ్రామం పల్నాడు జిల్లా కలెక్టరేట్‌కు 7 కి.మీ దూరంలో, మండల కేంద్రం రొంపిచర్లకు 7 కి.మీ దూరం మధ్యలో ఉంది. గ్రామంలో 2 వేల మంది ఓటర్లు ఉండగా, జనాభా 3 వేల మందికి పైగానే ఉన్నారు. మా గ్రామానికి నీటి కొరత తీవ్రంగా ఉంది. గ్రామానికి కోనేరు ఉన్నప్పటికీ దాని ద్వారా నీటి సరఫరా జరగడం లేదు. ఇటీవల జల్‌జీవన్ మిషన్ పథకం కింద రూ.2.50 కోట్ల వరకు నిధులు మంజూరయ్యాయి. గతంలోనూ ఎప్పటికప్పుడు మరమ్మత్తులు పేరిట రూ. లక్షలు ఖర్చు చేశారు. కేజీ బేసిన్ నుండి ఇతర రాష్ట్రాలకు గ్యాస్ సరఫరా చేస్తున్నారు. ఏడు మైళ్ల తిరుమల కొండమీదకు, నల్లమల్ల అడవిలో జంతువులకు నీటి కొరత లేకుండా చూస్తున్నారు. మారుమూల తండాలకు సైతం ట్యాంకర్ల ద్వారా నీళ్ల సరఫరా చేస్తున్నారు. మా గ్రామాన్ని పట్టించుకునే నాధుడే కరువయ్యారు. అనేక మార్లు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికి ప్రయోజనం లేదు. ఓట్ల కోసం వచ్చి నపుడు మాత్రం తప్పనిసరిగా సమస్య పరిష్కరిస్తామని చెప్పి, ఆ తరువాత మా వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. అడవిలో జంతువుల కంటే హీనంగా బతుకుతున్నాం. మా సమస్య పరిష్కరించండంటూ గ్రామస్తులు సమస్య వివరించి సంతకాలు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కల్యాణ్, ఎంపి లావు శ్రీకష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ, జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, చివరకు గ్రామ పంచాయతీ కార్యదర్శికీ వినతిపత్రాన్ని రిజిస్టర్‌పోస్ట్ ద్వారా పంపించారు.

ఇటీవల విచారణ కోసం వచ్చిన ఆర్‌డబ్ల్యూఎస్ ఏఇ రామాంజనేయ రెడ్డి నీటి సరఫరా కోసం అన్ని నిధులు ఇచ్చాం, ఇన్ని నిధులు ఇచ్చామని తాజాగా జల్‌జీవన్ మిషన్ కింద రూ.2.50 కోట్లు మంజూరయ్యాయనీ, కొంత మేర పనులు పూర్తయ్యాయని చెప్పారు. కోట్ల రూపాయల నిధులు మంజూరైయితే చుక్క నీరు ఎందుకు ఇవ్వలేకపోతున్నారని గ్రామస్తులు నిలదీయగా కోనేరు పరిశీలించి వచ్చి ఏం చేయాలో మీతో చర్చించి విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని వెళ్లి తమను సంప్రదించకుండా అటు నుంచి అటే వెళ్లిపోయారని గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామంలో భూగర్భ జలాలు సక్రమంగా లేక, ఉన్న నీరు రంగు మారి ఉప్పగా ఉంటున్నాయని తాగడానికి, సాధారణ అవసరాలకు నీరు లేక ఇబ్బంది పడుతున్నామని వాపోతున్నారు. పంచాయతీ అధికారులు నీరు సక్రమంగా ఇవ్వకుండానే నీటి పన్నులు కోసం వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే గ్రామ ప్రజా ప్రతినిధులు మా దృష్టికి తీసుకురాకుండా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తే వారొచ్చి నీరు ఇస్తారా అంటూ కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఒక్కో బజారుకు 4 నుండి 5 రోజులకోసారి నీటిని విడుదల చేసేవారు ప్రస్తుతం 10 నుండి 15 రోజులకొకసారి సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం కాల్వలు వస్తున్నా కొనేరులో చుక్క నీరు లేదు. వైసిపి హయాంలో అప్పటి గ్రామ ప్రజా ప్రతినిధులు వేసవిలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి కొంత మేర ఇబ్బంది లేకుండా చేశారు. గడిచిన వేసవిలో తాము నీటిని కొనుగోలు చేయాల్సి వచ్చిందని గ్రామస్తులు తెలిపారు.

పేదరికం చదువుకు అడ్డు కాదు

భిన్నస్వరాలు పుస్తకావిష్కరణలో డాక్టర్ పద్మకు ఘన సన్మానం



'భిన్న స్వరాలు' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

నా తండ్రి ఓ వలస కూలి. ఆయన కూతురిగా నేను డాక్టరేట్ సాధించడం నాకెంతో గర్వంగా ఉందనీ, ఇదంతా చదువు వల్లే సాధ్యమని ఇటీవల తెలుగు సాహిత్యంలో పరిశోధనం చేసి డాక్టరేట్ పొందిన వి.పద్మ అన్నారు. సోమవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆమెకు ఉషోదయ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. దీపావళి పండుగ ను పురస్కరించుకొని జరిగిన ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పరిషత్ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది పిన్నమనేని పాములయ్య మాట్లాడుతూ చదువు పట్ల ఆసక్తి పట్టుదలతోనే డాక్టర్ పద్మ తెలుగు సాహిత్యంలో డాక్టరేట్ పొందటం సాధ్యమైందని అన్నారు. ఈ సందర్భంగా ఆమెకు అభినందనలు తెలిపారు. ఉగాది ఉత్సవాలలో సాహితీ సమావేశాలు నిర్వహించి సాహితీవేత్తలను, భాషా కోవిదులతో కవితల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అదజేస్తామని తెలిపారు. సన్మాన గ్రహీత డాక్టర్ పద్మ, ఆమె భర్త, పాత్రికేయులు శిఖ సునీల్‌కుమార్‌ను పూలమాలలతో, దుశ్శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆమెకు సాహితీ వేత్త సత్యనారాయణ రాజు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సభలో డాక్టర్ పద్మ రాసిన "భిన్న స్వరాలు" పుస్తకాన్ని సభాధ్యక్షులు పిన్నమనేని పాములయ్య ఆవిష్కరించారు. సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా కార్యదర్శి పెద్దిరాజు ఆలపించిన అభ్యుదయ గీతాలు ప్రేక్షకులను అలరించాయి. సన్మాన గ్రహీత పద్మ మాట్లాడుతూ పల్నాడు జిల్లా ఈపూరు మండలం నల్లకుంట తండాలోని ఓ నిరుపేద కుటుంబానికి చెందిన నేను చదువు పట్ల ఎంతో ఆసక్తి కలిగి ఉన్నాను. నా కుటుంబం బతుకుతెరువు కోసం నిత్యం వలస వెళుతూ ఉండేది. ఎన్ని ఆటంకాలు వచ్చినా నా చదువును కొన సాగించి 2005లో ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం సాధించాను. ఆ తర్వాత ఉన్నత విద్య చదివి తెలుగు సాహిత్యంలో పరిశోధన చేసి 2025 ఏప్రిల్‌లో డాక్టరేట్ పొందాను. ఉమ్మడి గుంటూరు జిల్లాలో తెలుగు సాహిత్యంలో డాక్టరేట్ పొందిన తొలి గిరిజన మహిళను నేనే అని చెప్పటానికి సంతోషి స్తున్నాను అని అన్నారు. ఈ సభలో ఉషోదయ కళాపరిషత్ కార్యదర్శి హోటల్ ప్రసాద్, ప్రముఖ రంగస్థలం నటులు బతినేని లక్ష్మయ్య, మాతంగి సాంబశివరావు, ముట్టే రాంబాబు, రామకోటయ్య, జొన్నలగడ్డ రత్నరాజు, చైతన్య కళా స్రవంతి అధ్యక్షులు జి.అమర్నాథ్, సాహితీవేత్త ఎస్.రమాదేవి, సినీ నటులు, సిపిఐ పట్టణ కార్యదర్శి వి.చెన్నకేశవులు, ఎన్టీఆర్ కళా సంస్థ అధ్యక్షులు గుర్రం వెంకటేశ్వరరావు, శేషు, నాగేశ్వరరావు, చందు లూర్దయ్య, డివైఎఫ్ఐ నాయకులు జడ రాజ్ కుమార్, చేనేత కార్మిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కట్ట శివ దుర్గారావు, అనుముల వీర బ్రహ్మం పాల్గొని సన్మాన గ్రహీత డాక్టర్ పద్మను అభినందించారు.



సూపర్‌వైజర్లతో మాట్లాడుతున్న ప్రోగ్రాం ఆఫీసర్ రాజు

గర్భిణులు, బాలింతల కోసం కిల్కారి కాల్స్

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మాత శిశు మరణాలు తగ్గించటానికి కేంద్ర ప్రభుత్వం కిల్కారి కాల్స్‌ని ప్రవేశ పెట్టిందని రీజినల్ కిల్కారి ప్రోగ్రాం ఆఫీసర్ బి. రాజు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కంభంపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన జిల్లా ఆశ అధికారి ఎన్. సురేష్‌తో కలిసి సందర్శించారు. పిహెచ్‌సిలో సూపర్వైజర్లు ద్వారా కిల్కారి ప్రోగ్రాం ఏ విధంగా గర్భిణీలు, బాలింతలకు ఉపయోగపడుతుందో అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాల్వాయి గేట్ సచివాలయంలో ఫీల్డ్ విజిట్ చేసి గర్భిణీలు, బాలింతలను కలసి కిల్కారి కాల్స్ ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో, కాల్స్ వినకపోవటానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. కిల్కారి అంటే చిరునవ్వు అని అర్థమని, గర్భిణీ నాలుగో నెల నుంచి పుట్టిన బిడ్డ సంవత్సరం వరకు కిల్కారి కాల్స్ రావడం జరుగుతందని, వాళ్ళు ఏ వారంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వాయిస్ కాల్స్ ద్వారా ఆరోగ్య సేవలు అందిస్తారని తెలిపారు. 911600103660 అనే నెంబర్ నుంచి కిల్కారి కాల్ వస్తుంది, గర్భిణీలు, బాలింతలు వాళ్ళ మొబైల్ లో ఈ నెంబర్ సేవ్ చేసుకుంటే వచ్చినపుడు వినగాలుగుతారని, మరల తిరిగే వినాలి అంటే 14423 నెంబర్‌కి చేసి వినవచ్చుని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఆశ అధికారి సురేష్ , డాక్టర్ వెస్లీ , రమాదేవి, ఎలిజబెత్, వెంకటేశ్వరావు, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుల అర్జీలపై సమీక్ష

ప్రజాశక్తి - పొన్నూరు

ప్రజల వద్ద నుండి వచ్చిన అర్జీలను త్వరతగతిన పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పేర్కొన్నారు. పొన్నూరు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో పొన్నూరు పట్టణ, మండల రెవెన్యూ అధికారులతో రెవిన్యూ సదస్సులలో వచ్చిన అర్జిలపై రివ్యూ మీటింగ్ మంగళవారం నిర్వంచారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు, ప్రజల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తే సహించేది లేదన్నారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలను త్వరతగతిన పరిష్కరించాలన్నారు. రెవిన్యూ సదస్సులలో వచ్చిన అర్జిలలో ఎన్ని పరిష్కారమయ్యాయి, ఎన్ని కాలేదు, అందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రీసర్వే జరిగిన గ్రామాలు, జరుగుతున్న గ్రామాల, యెక్క వివరాలు, ఏ విధంగా సర్వే చేస్తున్నారన్న విషయాలు అడిగి తెలుసుకొన్నారు. 22ఏ లో వున్న రైతుల భూముల సమస్యలను పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎస్‌పిపి రోడ్డు, సాంబశివ నగర్ లో వున్న ఈనం, దేవాదాయ భూములను, వాటి సమస్యల గురించి తగు సూచనలు జారీచేశారు. ములుకుదురు గ్రామంలోని నివాస స్థలాలు గురించి చర్చించారు. సొంత ఇంటిని నిర్మించుకోసం అర్జీ ఇచ్చిన లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్ వెంటనే జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. పొన్నూరు పట్టణ మండల తహశీల్దార్ మహమ్మద్ జియావుల్‌హుక్, డిప్యూటీ తహశీల్దార్ మాధవి, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు రామారావు, రామకృష్ణ, మండల సర్వేయర్ రెవెన్యూ సిబ్బంది, హౌసింగ్ సిబ్బంది పాల్గన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

21, 22 వార్డుల పరిధిలోనే సచివాలయం ఏర్పాటు చేయండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సత్తెనపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఉన్న 21, 22 వార్డుల ప్రజలకు ఆ అవార్డుల పరిధిలోనే సచివాలయం ఏర్పాటు చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి డి.విమల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణను ఆయన కార్యాలయంలో కలసి సిపిఎం ఆధ్వర్యంలో ఆయావార్డుల ప్రజలు వినతిపత్రం అందజేశారు. విమల మాట్లాడుతూ 21, 22 వార్డులకు సంబంధించిన సచివాలయాన్ని నరసరావుపేట రోడ్డులోని వెంకటపతి కాలనీ లో ఏర్పాటు చేయడం వల్ల వృద్ధులు, మహిళలు, వికలాంగులు సచివాలయానికి వెళ్ళడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 23వ వార్డుకి సంబంధించిన సచివాలయం మున్సిపల్ కార్యాలయం వెనుక కమ్యూనిటీ హాలులో ఏర్పాటు చేయడంతో అవార్డు ప్రజలూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సిపిఎం నాయకులు అవ్వారు ప్రసాదరావు, షేక్ మస్తాన్వలి, ఎం హరిపోతురాజు, అనంత వెంకట్ నారాయణ, డి.వెంకటేశ్వర్లు, రాజకుమార్, కె.సుదారాణి, ఆయా వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

భారత పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పన్నుల భారాన్ని వేయడాన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో చిత్రపటాలను దహనం చేశారు. ట్రంప్ భారాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారని, ఎగుమతులు లేక ధరలు పడిపోతాయని నేతులు తెలిపారు. ట్రంప్ సుంఖాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. - ప్రజాశక్తి విలేకరులు

కాజలో..



ట్రంప్ చిత్రపటాల దహనం

కాజలో...

భారతపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పన్నుల భారాన్ని వేయడాన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘాల ఆధ్వర్యంలో ఖాజా గ్రామంలో చిత్రపటాలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు మాట్లాడాడుతూ అమెరికా భారత్‌పై పన్నుల భారాన్ని విపరీతంగా మోపిందన్నారు. ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తులపై పన్నుల భారం అధికంగా ఉందన్నారు. పన్నుల భారంతో రైతులు పండించిన పంటలు ఎగుమతులకు అవకాశం లేక మద్దతు ధర లేక కాస్త అయినా ఉన్న ధరలు పడిపోయే పరిస్థితి ఏర్పడింద న్నారు. టంప్ కక్ష పూరిత నిర్ణయాలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, బి.కోటేశ్వరి, ఎస్.సుమ, నిర్మల, పున్నయ్య, అప్పారావు, నాగేశ్వరరావు, గోపాల్ రెడ్డి, శివయ్య, అరుణ, పేరి రెడ్డి పాల్గొన్నారు.

తాడికొండలో..

స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద రైతు సంఘం నాయకులు ఆధ్వర్యంలో ట్రంప్ చిత్రపటాన్ని దహనం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి చింతల భాస్కరరావు మాట్లాడుతూ ట్రంప్ సుంకాలను విధించటాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆక్వా రంగానికి చెందిన రైతులు, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బాణావత్ భద్రయ్య, ఎం.జోషి వెంకటేశ్వర్లు శ్రీనివాసరావు రైతులు పాల్గొన్నారు.

పొనుగుపాడులో..

మండలంలోని పొనుగుపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ట్రంప్ విధిస్తున్న సుంకాలను వ్యతిరేకించాలని కోరుతూ ట్రంప్ చిత్రపటాన్ని దగ్ధం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు వ్యవసాయ కార్మికులు కౌలు రైతులు మరియు సిఐటియు మండల నాయకులు ఎస్.ఎం.వలి పాల్గొన్నారు..

చిలువూరు, తుమ్మపూడిలలో..

మండలంలోని చిలువూరు, తుమ్మపూడి గ్రామాలలో వ్యవసాయ కార్మిక సంఘం వ్యవసాయ కార్మిక సంఘం కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో ట్రంప్ చిత్రపటాన్ని దగ్ధం చేయటం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బాలరాజు మాట్లాడుతూ విధించిన సుంకాల కారణంగా భారతదేశ ఆర్థిక పరిస్థితి దెబ్బతింటుందని, ఆక్వారంగం టెక్స్‌టైల్ రంగం పౌల్ట్రీ, స్పిన్నింగ్ మిల్లులు మూతబడిపోయి వేలాదిమంది కార్మికులు రోడ్డున పడే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సుంకాలను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం సంఘంజిల్లా కార్యదర్శి ఎం నాగమల్లేశ్వరరావు కె.జోజి, ఎం.కోటేశ్వరావు, జి.బాలచంద్రుడు కె.ప్రభాకర్‌రావు కె.బాలస్వామి బెంజిమెన్ నరసింహారావు గోపాలరావు మంగయ్య. మరి యదాసు బి.మల్లికార్జునరావు మధుసూదన్ రావు, బి రాందాసు గోపి శ్రీరాములు పాల్గొన్నారు.

పేరేచర్లలో..

మేడికొండూరు మండలం పేరేచర్ల గ్రామాలలో ట్రంపు దిష్టిబొమ్మను దహనం చేశారు. గుంటూరు జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షులు బొట్ల రామకృష్ణ మాట్లాడుతూ అమెరికా పోలీస్ పాత్ర తగ్గుతుందని అనేక దేశాలపై అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ పన్నుల ఆంక్ష చేయించడానికి వ్యతిరేకించారు. ముఖ్యంగా మన రాష్ట్రంలో పండే రొయ్యల పరిశ్రమపై ఈ భారం పడుతుందన్నారు. పరిశ్రమలు మూతబడి కొన్ని లక్షల సంఖ్యలో కార్మికులు వీధిన పడే పరిస్థితి తలెత్తిందన్నారు. అమెరికా నుండి భారత్‌కు దిగుమతి అయ్యే పంటలపై సుంకాలు తగ్గించి, దిగుమతి చేసుకొనుటకు భారత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తుందన్నారు. ఈ ప్రభావంతో పంటలు ముఖ్యంగా కోళ్ల పరిశ్రమ, పాడి పరిశ్రమ, పత్తి, మొక్కజన్న పంటలపై దీని ప్రభావం పడుతుందన్నారు. ఈ ప్రభావంతో మన రాష్ట్రంలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అమెరికా అనుసరించే విధి విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు చైతన్య చైతన్యంతో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండి సాధిక్, ఎస్.కె.సిలార్, జె.సాంబశివరావు, రసూల్, సుభాని ఉమర్, తదితరులు పాల్గొన్నారు.







ఫిరంగిపురం మండలం పొనుగుపాడులో, పేరేచర్లలో, చిలుమూరు, తుమ్మపూడిలో ట్రంప్ దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న నాయకులు



మాట్లాడుతున్న కంచుమాటి అజయ్

పాడి రైతుల సమస్య పరిషారానికి కృషి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మండలంలోని కాజ గ్రామంలో పాల రైతుల సమస్యలను తెలుసుకొని, వాళ్ల సమస్యలు పరిష్కారానికి పాల రైతుల సంఘం సంఘం నిరంతరం కృషి చేస్తుందని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంచుమాటి అజయ్ అన్నారు. ఈనెల 25వ తేదీన తెనాలిలో జరుగునున్న పాలు రైతులు సంఘం గుంటూరు జిల్లా ప్రద మహాసభను జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్రంలో 40 లక్షల మంది పాడి రైతులు పాల ఉత్పత్తి చేసి పిల్లలకు, ప్రజలకు పౌష్టికాహారం ద్వారా అందిస్తున్నారు ఈ పరిస్థితుల్లో పాల రైతులు గిట్టుబాటు గాక వదిలేసినట్లయితే భవిష్యత్తులో విదేశీ పాలు, పాల పౌడర్ వలన కల్తీ పాలు ప్రమాదం ఉందన్నారు. దీన్ని అధిగమించుటకు రాష్ట్రవ్యాప్తంగా పాడే రైతులను వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వానికి తెలిసేలా చేస్తామని భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం కోసం ఈనెల 25వ తేదీన తెనాలిలో జరిగే జిల్లా పాల రైతుల ప్రథమ మహాసభను జయప్రదం చేయాలన్నారు. వెటర్నరీ డాక్టర్ ఉండేలా, ఉచిత మందులు అందించాలని, వడ్డీ లేకుండా గేదెలకు ,ఆవులకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి తమ్మ ప్రసాద్ రెడ్డి, ,కారుమూరి గోపాల్ రెడ్డి, ఆర్ల రామయ్య, గౌతు గట్ల కోటయ్య, ఆర్ల సాంబయ్య, ప్రకాష్ రావు, సామ్రాజ్యం మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసం ప్రాణాలర్పించిన అమరారెడ్డి

44వ వర్ధంతి సందర్భంగా స్థూపం వద్ద ఘన నివాళులు - పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - తాడేపల్లి

ప్రజల కోసం జండాలెత్తి ప్రాణాలనూ అర్పించిన ధన్యజీవి మేక అమరారెడ్డి అని సీనియర్ నాయకులు డి.వెంకట్‌రెడ్డి అన్నారు. స్థానిక స్మారక స్థూపం వద్ద అమరారెడ్డి, బండారు ముత్యాలు, మాలకొండరెడ్డి విగ్రహాలకు వెంకట్‌రెడ్డి, వి.దుర్గారావు, ఎం.నాగేశ్వర రావు పూలమాలలేశారు. సిపిఎం, సిఐటియు జెండాలను శ్రీనివాసకుమారి, కె.బాబురావు ఆవిష్కరించారు. వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్యారి కంపెనీలో కార్మికునిగా చేరి యూనియన్ పటిష్టత కోసం అమరారెడ్డి పాటుపడ్డారని, 1964లో పార్టీ చీలిక అనంతరం తాడేపల్లిలో బలమైన కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడానికి తీవ్రంగా కృషి చేశారన్నారు. ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయంలో అమరారెడ్డిపై కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు జారీ అయినా ఆయనమాత్రం వెన్నుచూపలేదన్నారు. దేశంలో జరిగిన రైల్వే సమ్మె ఎక్కడా లేని విధంగా తాడేపల్లిలో నూరు శాతం విజయవంతం కావడంతో అమరారెడ్డి పాత్ర ఉందని చెప్పారు. కుల వివక్షకు వ్యతిరేకంగా ముందుపీటిన నిలిచారని, ఈ ప్రాంతంలో సిపిఎం అభివృద్ధిని ఓర్వలేని సంఘ వ్యతిరేక శక్తులు అమరారెడ్డిని పొలం నుండి ఇంటికి వస్తుండగా ప్రస్తుతం కృష్ణ కెనాల్ జంక్షన్ వద్ద దారిగాచి హత్య చేశాయని తెలిపారు. అమరారెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్దామన్నారు.



స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పేదలకు దుప్పట్లు పంపిణీ

సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో, కొత్తూరు శాఖ పరిధిలోని అంబేద్కర్ కాలనీలోని 100 పేద కుటుంబాలకు దుప్పట్లు, కండువాలు పంపిణీ చేశారు. ప్యారి కంపెనీ ఆవరణలోని 75 కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం పట్టణం కమిటీ సభ్యులు ఎం.శ్రీనివాస్‌రెడ్డి, డి.విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడారు. తాడేపల్లి సర్పంచ్‌గా అమరారెడ్డి చేసిన సేవలను వివరించారు. ఆయా కార్యక్రమాల్లో ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎ.చిష్టి, సిపిఎం పట్టణ, రూరల్ కార్యదర్శులు బి.వెంకటేశ్వర్లు, పి.కృష్ణ, నాయకులు జి.సుబ్బారెడ్డి, డి.విజయబాబు, కె.మేరీ, బి.దశరథ రామ్‌రెడ్డి, బి.గోపాల్‌రెడ్డి, ఎన్.నాగేశ్వరరావు, ఎస్.గిరిజ, సుధా, గెడ్డన్న, ఎస్.కె బాష, బి.రామారావు, వై.బర్నాబాస్, ఎన్.దుర్గారావు, వి.శాస్త్రి, బి.సుబ్బారావు, డి.యోహాను, ఎం.దావీదు, డి.రాంబాబు, శ్రీరాములు పాల్గొన్నారు.

కవి మాధవరావుకు కళామిత్ర సాహితీ అవార్డు

ప్రజాశక్తి - తుళ్ళూరు



బండ్ల మాధవరావు

మండలంలోని అనంతవరంకు చెందిన ప్రముఖ కవి బండ్ల మాధవరావుకు ఒంగోలు కళా మిత్ర మండలి వారి కొంపల్లి బాలకృష్ణ స్మారక సాహితీ ప్రతిభా పురస్కారం అందజేస్తున్నట్లు కళామిత్ర మండలి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ నూనె అంకమ్మరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒంగోలు ఎన్‌టిఆర్ కళాక్షేత్రంలో నవంబర్ 2వ తేదీన జరిగే కార్యక్రమంలో ఈ పురస్కారం అందజేయనున్నట్లు తెలిపారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతులమీదుగా ఉగాది పురస్కారం అందుకున్న మాధవరావు తానా సాహితీ పురస్కారం, ఆలూరి బైరాగి స్మారక పురస్కారం వంటి ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్నారు. కళామిత్ర అవార్డు అందుకోబోతున్న మాధవరావును పలువురు సాహితీవేత్తలు అభినందించారు.



పాడి రైతులకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు

పాడిరైతులకు ప్రోత్సాహక ధర కల్పించాలి

ప్రజాశక్తి - కొల్లిపర

కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మాదిరి ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా పాడి రైతులకు లీటరుకు 8 రూపాయలు నుండి పది రూపాయలు ప్రోత్సాహక ధర కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రైతు సంఘం నాయకులు బ్రహ్మేశ్వరరావుతో కలిసి కొల్లిపర మండలం కుంచవరం అత్తోట, యాదవపాలెం, సిరిపురం గ్రామాల్లో పాల రైతులని కలసి ఈనెల 25వ తేదీన తెనాలి లో జరిగే ఆంధ్రప్రదేశ్ పాల రైతుల సంఘం జిల్లా మహాసభకు రావాలని కోరుతూ మంగళవారం కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా శివసాంబి రెడ్డి మాట్లాడుతూ పశువుల ధరలు ఎండు గడ్డి పచ్చి గడ్డి తౌడు దాన పశువుల మందులు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని చెప్పారు. దీనివల్ల అమెరికా నుండి పాలు, పాల ఉత్పత్తులు భారత్‌కు దిగుమతి అయితే పాల రైతులు దివాళా తీసే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా నాయకులు యార్లగడ్డ బ్రహ్మేశ్వర రావు మాట్లాడుతూ ప్రైవేటు డైరీలపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని కల్తీ పాలను అరికట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో అత్తోట సర్పంచి దేశ బోయిన నాగపుణేశ్వరరావు తుళ్ళి మిల్లి నాగరాజు డి.గోపయ్య, టి.పాములు, వెంకటేశ్వరరావు, కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు సక్రమంగా అందించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - గుంటూరు

సాగునీటి కాలువలు పరిధిలోని పంట పొలాలకు సాగునీరు సక్రమంగా అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జలవనరుల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సాగునీటి కాలువల కింద ఉన్న తాగునీటి చెరువులను నింపటానికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. జిల్లాలోని భారీ సాగునీటి కాలువలు కృష్ణా పశ్చిమ డెల్టా, గుంటూరు కెనాల్స్, నాగార్జున సాగర్ ప్రాజెక్టు సత్తెనపల్లి, లింగాయపాలెం బ్రాంచ్ కాలువల పరిధిలోని సాగు భూముల విస్తీర్ణం, వరదనీటి డ్రెయిన్లు వివరాలను మ్యాప్‌లు, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు జిల్లా కలెక్టర్‌కు తెలిపారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాలువల నిర్వహణ, మరమ్మతులు, అభివఅద్ధికి మంజూరు చేసిన పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించి వేగవంతంగా పనులు పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఇరిగేషన్ ఎస్.ఈ.వెంకటరత్నం, ఈఈ రమేష్, డ్రెయినేజ్ విభాగం డీఈ ధనలక్ష్మి, ఏఈలు పాల్గొన్నారు.



పోస్టరును ఆవిష్కరిస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్, తదితరులు

'సలాం పోలీస్' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయపురిసౌత్ (రెంటచింతల)

మండల కేంద్రమైన రెంటచింతలలో మంగళవారం గిరిజన సంక్షేమ బాయ్స్ స్కూల్లో పోలీసుల అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సింహాద్రిమోహన్, కన్నెగంటి హనుమంతు ఫౌండేషన్ అధ్యక్షులు విద్యావేత్త నారాయణపురం శ్రీనివాసులు 'సలాం పోలీస్' పోస్టరును ఆవిష్కరించారు. వక్తలు మాట్లాడుతూ ఉగ్రవాదులు, తీవ్రవాదుల తూటాలకు బలైన హోంగార్డ్ దగ్గర నుంచి ఐపీఎస్ ఆఫీసర్స్ వరకు వారి ప్రాణత్యాగానికి గుర్తుగా పోలీస్ అమరవీరుల దినోత్సవం జరుపుకుంటారన్నారు. అమర నాగేశ్వంరావు, అరుణకుమారి, భాగ్యమేరి, పీవీ నరసింహారావు, కృష్ణ నాయక్, వెంకయ్య, శాంతివర్ధన్, పి.సర్‌తాజ్ బేగం పాల్గొన్నారు.



బహుమతి ప్రదానోత్సవంలో పాల్గొన్న అతిథులు

ఎస్పీ బాలు రాష్ట్రస్థాయి పోటీలు విజయవంతం

ప్రజాశక్తి - వినుకొండ

రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ వారు ఆదివారం నిర్వహించిన ఎస్పీ బాలు స్మారక రాష్ట్ర స్థాయి పాటల పోటీ ల కార్యక్రమం విజయవంతంగా జరిగింది. పాటల పోటీ లకు రాష్ట్రం నలుమూలల నుండి 70 మంది గాయనీ గాయ కులు తమ స్వరమాధుర్యాన్ని ప్రేక్షకులకు పంచారు. ఉదయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో వినుకొండ పుర పాలక సంఘ చైర్మన్ డాక్టర్ దస్తగిరి సతీమణి కౌన్సిలర్ షకీలా దస్తగిరి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వినుకొండ మార్కెట్ యార్డు చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్ ముఖ్య అతిథిగా. వినుకొండ విద్యావంతుల వేదిక వ్యవస్థాపక బాధ్యులు సీనియర్ న్యాయవాది లూకా గౌరవ అతిథిగా హాజరై బాలసుబ్రహ్మ ణ్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సాయంత్రం ఆలా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన బహు మతి ప్రదానోత్సవ సభకు ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక శాసన సభ్యులు జీవి. ఆంజనేయులు, జిడిసిసి బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లిఖార్జునరావు, రోటరీ జిల్లా 3150 మాజీ గవర్నర్ పి. శివనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆంజనేయులు మాట్లాడుతూ జాషువా వంటి సాహితీ వేత్త పుట్టిన గడ్డలో మధుర గాయకుడు ఎస్పీ బాలు స్మారక కార్యక్రమం గొప్ప జరగటం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. అనంతరం బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ప్రధమ బహుమతి శివబాబు (విజయవాడ), ద్వితీయ బహుమతి దుర్గా ప్రసాదరావు (రాజమండ్రి), తృతీయ బహుమతిని చవల వెంకటేశ్వర్లు (చిలకలూరిపేట) ఝాన్సీ (విజయవాడ) గెలుచు కున్నారు. మరో 12మందికి కన్సోలేషన్ బహుమతులు లభించాయి. రోటరీ అధ్యక్షులు వైవీ. నారాయణ, కార్యదర్శి బాజీ, కోశాధికారి నవీన్, కళాసాగరి కార్యక్రమాల కార్యదర్శి గుత్తా గురునాథం, ఉపాధ్యక్షులు స్వామి శ్రీనివాస్, రోటరీ మాజీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, చిరుమామిళ్ల కోటేశ్వరరావు, మాజీ కోశాధికారి మస్తాన్, వినుకొండ విద్యావంతుల వేదిక సభ్యులు మస్తాన్, బాషా పాల్గొన్నారు.



ట్రంప్ చిత్రపటాన్ని దహనం చేస్తున్న సిపిఎం నాయకులు

ట్రంప్ చిత్రపటాలు దహనం

ప్రజాశక్తి-ముప్పాళ్ల

అమెరికా అధిపత్య ధోరణికి నిరసనగా మండలంలోని మాదల, నార్నెపాడు గ్రామాలలో మంగళవారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చిత్రపటాన్ని దహనం చేశారు. సిపిఎం మండల కార్యదర్శి గుంటుపల్లి బాలకృష్ణ పాల్గొని మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వాణిజ్య యుద్ధం వల్ల భారత్ సహా ప్రపంచ దేశా లపై తీవ్ర ప్రభావం చూపడమే కాకుండా మన వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తుందని అన్నారు. దిగుమతి సుంకాలు పెంచి అధి పత్య ధోరణిని ప్రదర్శించడం సరికాదన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం లొంగుబాటు విధానంపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు నిరసనగా ట్రంప్ చిత్ర పటాలను దహనం చేస్తున్నామని చెప్పారు. కందిమళ్ళ సాంబశివరావు, రావిపాటి వెంకటేశ్వర్లు, చింతపల్లి నాగమల్లేశ్వరరావు, కంచర్ల నాగేశ్వర రావు, పఠాన్ సైదాఖాన్, సత్యనారాయణ రెడ్డి, రామారావు, వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య, కూరపాటి ప్రభాకర్ రావు, దాసరి అప్పారావు, తొండపి మస్తాన్‌రావు, నూకారపు సాంబశివ రావు, ఎం.నాగేశ్వరరావు, పెద్దిరెడ్డి పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - యడ్లపాడు

అమెరికా ఆధిపత్య ధోరిణిని వ్యతిరేకిస్తూ, ప్రధాని మోడీ లొంగుబాటు విధానాన్ని నిరసిస్తూ యడ్లపాడులో సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం ప్రదర్శన, ధర్నా చేశారు. స్థానిక పిఆర్ విజ్ఞాన కేంద్రం నుంచి ప్రారంభమైన ప్రదర్శన ప్రధాన వీధుల గుండా జాతీయ రహదారి వంతెన వద్దకు చేరింది. ట్రంప్ చిత్ర పటాన్ని దహనం చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు పి.సుబ్బారావు మాట్లాడారు. రోశయ్య, ఎన్.కాళిదాసు, బి.పీటర్, జె.శంకరరావు, ఆర్.ఆంజనేయులు పాల్గొన్నారు.

రేపు 'విజన్ 2047' పై విద్యార్థులతో ర్యాలీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేటలో ఈనెల 23వ తేదీన స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలను ప్రచారం చేయడానికి 10వేల మందికి పైగా కళాశాల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సారథ్యంలో విద్యాసంస్థల డైరెక్టర్లు ఆధ్వర్యంలో చేపట్టనున్నారు. మంగళవారం టిడిపి నియోజకవర్గ కార్యాలయంలో పలు విద్యా సంస్థల డైరెక్టర్లు ఎమ్మెల్యే అరవిందబాబుతో విజన్ 2047 పై గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రాన్ని సంపన్న, ఆరోగ్యవంత, సుఖవంత రాష్ట్రంగా మార్చడమే 'విజన్ 2047' లక్ష్యమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్ 2047తో సమన్వయంగా పని చేస్తున్నారు. సున్నా పేదరికం, 100 శాతం సాక్షరత సాధించడం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఏఐ, డీప్ టెక్, ఉపాధి సృష్టి ద్వారా ఈ లక్ష్యాలను సాధించడం సాధ్యమని యువత, విద్యార్థులు ఈ ప్రక్రియలో కీలకమన్నారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఎంఓయుపై మాట్లాడుతూ రూ.87,520 కోట్ల పెట్టుబడితో గిగావాట్ సామర్థ్యం కలిగిన ఏఐ పవర్డ్ డేటా సెంటర్ స్థాపించడం ద్వారా 6 వేల మందికి ప్రత్యక్షంగా, 30 వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందన్నారు. డేటా సెంటర్ విశాఖను గ్లోబల్ కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుందన్నారు. వ్యవసాయం, విద్య, ఆరోగ్య రంగాల్లో ఏఐ ద్వారా విప్లవాత్మక మార్పులు వస్తాయని ఎమ్మెల్యే వివరించారు. విద్యాసంస్థల డైరెక్టర్లు ర్యాలీకి సహకరిస్తామని, విద్యార్థులను ప్రోత్సహిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

కార్తీకమాసం ప్రత్యేక యాత్ర సేవలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కార్తీకమాసం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం పంచరామ క్షేత్రాలు, మహానంది, యాగంటి, శ్రీశైలం, ఇతర ప్రముఖ శైవ క్షేత్రాలకు నరసరావుపేట నుండి ఆర్టీసీ ప్రత్యేక యాత్ర బస్సు సేవలను ఏర్పాటు చేసింది. జిల్లా పరిధిలోని ఆరు డిపోల నుండి ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సులతో ఈ సేవలు అందజేయనున్నారు. ఈ బస్సులలో శుభ్రమైన సీటింగ్, ఆన్‌లైన్ రిజర్వేషన్, సురక్షిత ప్రయాణ వాతావరణం వంటి సౌకర్యాలు ఉంటాయి. ప్రతి కార్తీక సోమవారం పంచరామ క్షేత్రాల దర్శనానికి ఆదివారం సాయంత్రం అన్ని డిపోల నుండి బస్సులు అందుబాటులో ఉంటాయనీ, కార్తీక పౌర్ణమి సందర్భంగా అరుణాచలం క్షేత్ర దర్శనం కోసం కాణిపాకం, అలివేలు మంగాపురం, శ్రీకాళహస్తి, శ్రీనగర్ గోల్డెన్ టెంపుల్ (కంచి)లకు ప్రత్యేక బస్సు సేవలు నడపబడతాయని పల్నాడు జిల్లా ప్రజా రవాణా అధికారి తెలిపారు. శబరిమల యాత్రికుల కోసం స్పెషల్‌హైర్ పద్ధతిలో అందుబాటు ధరలలో బస్సులు ఏర్పాటు చేశామనీ, భక్తులు సమీప బస్‌స్టేషన్లలో రిజర్వేషన్ సౌకర్యాన్ని వినియోగించుకొని ప్రత్యేకయాత్ర బస్సుల ద్వారా శైవక్షేత్రాలను దర్శించుకోవాలని సూచించారు.

అయోడిన్ లోపంపై అవగాహన

ప్రజాశక్తి - యడ్లపాడు

ప్రపంచ అయోడిన్ లోప రుగ్మత నివారణ దినోత్సవం సందర్భంగా నరేంద్ర సువర్ణ కుమారి ఫౌండేషన్ వారు అయోడిన్ లోపాలపై అవగాహన కార్యక్రమం ఎడ్లపాడు జడ్పీహెచ్‌ఎస్, తిమ్మాపురం జడ్పీహెచ్ పాఠశాలల్లో ప్రపంచ నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎంలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము అక్టోబర్ 21వ తేదీన ప్రపంచ అయోడిన్ లోప రుగ్మత నివారణ దినోత్సవం నిర్వహిస్తారని తెలిపారు. శరీరంలో అయోడిన్ తక్కువగా ఉంటే థైరాయిడ్ హార్మోనుల ఉత్పత్తి తగ్గి హైపోథైరాయిజం గాయిటర్ వంటి సమస్యలు వస్తాయన్నారు. అయోడిన్ తక్కువగా ఉన్నప్పుడు తీసుకోవలసిన ఆహార పదార్థములు, అయోడిన్ ఎక్కువగా ఉన్న వారు తీసుకోవలసిన ఆహార పదార్థముల గురించి వివరించారు. అయోడిన్ తక్కువగా ఉన్న వారి లక్షణాలను, ఎక్కువగా ఉన్నవారి లక్షణాలను తెలియ జేశారు. 12 సంవత్సరముల పైబడిన వారు తప్పనిసరిగా 150 మైక్రోగ్రామ్స్ అయోడిన్ తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎడ్లపాడు జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ హెచ్‌ఎం జి.విజయ భారతి, తిమ్మాపురం జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ వి.వెంకటాద్రి నాయుడు, ఉపాధ్యాయులు, ఫౌండేషన్ అధ్యకు రాలు, ఉప



సమీక్షా సమావేశంలో విద్యుత్ అధికారులు

విద్యుత్ అధికారులతో సమీక్ష

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల డివిజన్ కార్యాలయంలో విద్యుత్ అధికారులు, సిబ్బందితో పల్నాడు సూపరింటింగ్ ఇంజినీర్ డాక్టర్ పి.విజయ్‌కుమార్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ బి.వెంకటేశ్వ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్. సింగయ్య సమీక్ష సమా వేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో అగ్రి కల్చర్ వర్క్స్, రెవెన్యూ కలెక్షన్స్, ఆర్‌డిఎస్‌ఎస్ వర్క్స్, పీఎం సూర్యా ఘర్ ప్రోగ్రెస్ గురించి, ఇతర విభాగాలకు చెందిన పనుల గురించి రివ్యూ చేశారు. ఈ సమావేశంలో డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్, అసి స్టెంట్ అకౌంట్ ఆఫీసర్స్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

సీఎంఆర్‌ఎఫ్ సాయంతో టిడిపి కూటమిప్రభుత్వం ప్రజారోగ్యానికి ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందనే సత్యాన్ని వైసీపీ కార్యకర్తలు కూడా గ్రహించారని, తమ అనారోగ్య సమస్యల్ని సోషల్ మీడియా ద్వారా మంత్రి లోకేశ్‌కు తెలియచేయడమే ఇందుకు నిదర్శనమని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో యడ్లపాడు, నాదెండ్ల మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను 31 మందికి రూ.17.68 లక్షల విలువైన చెక్కుల్ని అందించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జవ్వాజి మదన్‌మోహన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, మార్కెట్‌యార్డ్ వైస్‌చైర్మన్ పిల్లి కోటేశ్వర రావు, టీడీపీ నాయకులు పోపూరి వెంకయ్య, రాఘవయ్య, వెంకట రత్తయ్య, నాగేశ్వరరావు, స్వాములు పాల్గొన్నారు.

ఫెన్సింగ్ పోటీల్లో 'ధనలక్ష్మి' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఈపూరు



జి. సబిత బి.సాయి కిరణ్

ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో ఈ నెల 18వ తేదీన జరిగిన అంతర్ కళాశాలల ఫెన్సింగ్ పోటీలలో మండలంలోని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల క్రీడాకారులు జి సబిత, బి సాయి కిరణ్ ప్రతిభ కనబరిచి అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ చుండు వెంకటరావు మంగళవారం తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు నవంబర్ ఒకటో తేదీన గుజరాత్ రాష్ట్రంలోని గురునానక్ దేవ్, అమత్సర్ విశ్వవిద్యాలయంలో జరిగే పోటీలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. క్రీడాకారులను కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మేదరమెట్ల రామ శేషగిరిరావు అధ్యాపకులు ఆర్.బలరాం నాయక్, సిహెచ్ అరవింద్, కె సాయిప్రసాద్, ఎం.దాసు అభినందించారు.

హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్న మాజీ ఎమ్మెల్యే

ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వైసిపి పల్నాడు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఈ నెల 17న అర్ధరాత్రి స్వర్గపురిలో జరిగిన కాటికాపరి ఎఫ్రాన్ హత్య వైసిపి వర్గీయుల పనేననీ, హత్య వెనుక డాక్టర్ గోపిరెడ్డి హస్తం ఉందని ఎమ్మెల్యే అరవిందబాబు ఆరోపించారు. ఈ మేరకు ఎఫ్రాన్ కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం ఎస్పి కార్యాలయంలో నిందితులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. అనంతరం చదలవాడ మాట్లాడుతూ వైసిపి వర్గీయులు రాజకీయ మనుగడ కోసం రాష్ట్ర వ్యాప్తంగా హత్యా రాజకీయాలు ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. గోపిరెడ్డి అంటే గొడ్డలిపోటు అంటూ ఘాటు విమర్శలు చేశారు.

ఆరోపణలు చేస్తే పరువు నష్టం దావా వేస్తా

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మతి భ్రమించి మాట్లాడుతున్నారనీ, నరసరావుపేట నియోజకవర్గంలో ఎక్కడ ఏమి జరిగినా వైసిపికి, తనకు ఆపాదించడం తగదని మాజీ ఎమ్మెల్యే వైసీపీ పల్నాడు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నరసరావుపేట పట్టణ గుంటూరు రోడ్డులోని వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాటికాపరి ఎఫ్రాన్ హత్యకు తనకు కానీ, వైసిపి వర్గీయులకు ఎటువంటి సంబంధం లేదన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ ఆరోపణలు చేయకుండా ఆధారాలతో మాట్లాడాలన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం లేదా సిబిఐ విచారణ వేస్తే విచారణకు తన వంతు పూర్తిగా సహకరిస్తానన్నారు. అలాకాకుండా అనవసర ఆరోపణలు చేస్తే పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు.



అమృతరావు విగ్రహానికి పూలమాల వేస్తున్న జెడ్‌టిసి సభ్యులు

ఘనంగా అమృతరావు జయంతి

ప్రజాశక్తి - మేడికొండూరు

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఉద్యమ సారధి తాటికొండ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తమనంపల్లి అమృతరావు 106వ జయంతి వేడుకలు ఘనంగా మంగళవారం మండలంలోని విశదల గ్రామంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పిటిసి సభ్యులు కందుల సిద్దయ్య హాజరయ్యారు. విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమనంపల్లి అమఅతరావు రాజకీయ నాయకునిగా ప్రజలకు చేసిన మేలులు మరువలేనివి అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో చేపట్టిన ఉద్యమం ఇప్పటికీ మర్చిపోలేనిదని గుర్తు చేశారు. రాజకీయ నాయకులకు ఉద్యమకారులకు అమఅత రావు ఆదర్శ ప్రాయుడని తెలిపారు. కార్యక్రమంలో మేడికొండూరు మండల వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షులు ఉడతా ప్రభాకర్ రావు, తమనంపల్లి శాంతయ్య, షేక్ బాజీ, సుబ్బారెడ్డి, పాములపాటి జయ రావు, నాగుల్ మేరా, రవి, హాజీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఈ జయంతి వేడుకలలో పాల్గొన్నారు.



ఏర్పాట్లపై సమీక్ష... ఏర్పాటు చేసిన క్యూలైన్లు (ఇన్‌సెట్)

శివాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు

ప్రజాశక్తి - పెదకాకాని

స్థానిక మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాస పూజల కోసం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ మంగళవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ నుండి నవంబర్ 20వ తేదీ వరకు దేవస్థానం భక్తులతో కిక్కిరిసిపోతుందని కార్తీక దీపాలు వెలిగించి భక్తులు స్వామివారిని అమ్మవారిని దర్శించుకుంటారని తెలిపారు. ఉత్సవాలకు సహకరిస్తున్న వివిధ శాఖల అధికారులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



పున్నారెడ్డిని సన్మానిస్తున్న ఆరోగ్య సిబ్బంది

పున్నారెడ్డికి అభినందనలు

ప్రజాశక్తి తెనాలి

ఆరోగ్య విస్తరణాధికారుల సంఘం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన వంగల పున్నారెడ్డిని ఆరోగ్య సిబ్బంది అభినందించారు. స్థానిక పాత ప్రభుత్వ వైద్యశాల ఆవరణ లోని మలేరియా సబ్ యూనిట్ కార్యాలయంలో ఆదివారం జరిగిన ఎన్నికలలో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మలేరియా, ఫైలేరియా విభాగం సిబ్బంది మంగళవారం కొత్తపేట సహాయ మలేరియా అధికారి కార్యాలయములో ఆయన అభినందన సభ నిర్వహించి, సత్కరించారు. కార్యక్రమంలో సిబ్బంది ఎస్.ఉమాకాంత్, ఎ.బాలచంద్రమౌళి, జి.రవి కుమార్, బి.మల్లేశ్వరరావు, డి. శివ నాగమల్లేశ్వరరావు, టి శివరామప్రసాద్, ఎం రత్నాకరరావు, షేక్ నవీద్, షేక్ రషీద్, సయ్యద్ కరిముల్లా, డి.శ్రీనివాసరావు, ఉజవేణుగోపా లరావు, ఎస్‌జశరత్ బాబు,షేక్ బాషీద్, మైలా అప్పారావు పాల్గొన్నారు.

వక్తృత్వ పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి - పొన్నూరు

వక్తృత్వ పోటీలలో పొన్నూరు మండలం మాచవరం గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జె .బేబీ సుప్రియ ద్వితీయ స్థానాన్ని సాధించింది. జె .బేబీ సుప్రియ ను జిల్లా కలెక్టర్ తమీమ్ ప్రసంసా పత్రాలు అందజేశారు.

విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలి

ప్రజాశక్తి - తెనాలి

విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేయాలని డిఎస్‌పి బి.జనార్దన్‌రావు కోరారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక చెంచుపేట రావి అమ్మయ్య చౌక్‌లోని ఐపీఎస్ అధికారి ఉమేష్ చంద్ర విగ్రహానికి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో అమరులైన వారిని స్మరించుకోవాలని, వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. శాంతి భద్రతలను కాపాడడంలో పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు. వన్ టౌన్ సీఐ వి. మల్లికార్జున రావు, త్రీ టౌన్ సీఐ ఎస్. సాంబశివరావు, ఎస్‌ఐలు కె. అనంద్, పి.కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, ట్రాఫిక్ ఎస్ఐ బ్రహ్మయ్య, పోలీసు సిబ్బంది, ఉమేష్ చంద్ర కుటుంబ సభ్యులు, జాస్తి భుజంగేశ్వరరావు. రావెళ్ల మురళీకష్ణ. దగ్గుబాటి బ్రహ్మయ్య. దేవభక్తుని ఉమామహేశ్వరరావు. అయినంపూడి కోటేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు.



ఉమేష్ చంద్ర విగ్రహానికి నివాళులర్పిస్తున్న డిఎస్‌పి, సిబ్బంది

జిఆర్‌పి స్టేషన్‌లో..

రైల్వేస్టేషన్‌లోని జీఆర్పీ పోలీస్‌స్టేషన్ వద్ద అమరవీరులకు నివాళులర్పించారు. జీఆర్పీ ఎస్ఐ జి. వెంకటాద్రి బాబు, సిబ్బంది అమరవీరులకు నివాళులర్పిస్తూ నినాదాలు చేశారు. తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోలీస్ అధికారులు విధులు నిర్వహిస్తుంటారని అన్నారు. పోలీసు అమర వీరుల త్యాగాలు విస్మరించుకోవాలన్నారు. ప విధి నిర్వహణలో ఎంతో మంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోయారని చెప్పారు. వారి సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు జరుపుకుంటున్నామని చెప్పారు. ఆర్‌పీఎఫ్ సిబ్బంది, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

పేద చేనేతలను ఆదుకోవడమే పిఐడబ్ల్యూఎ లక్ష్యం

ప్రజాశక్తి - మంగళగిరి

పద్మశాలి చేనేత కుటుంబాల్లోని విద్యార్థులను, ఆపదలో ఉన్న పేద చేనేత కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ పనిచేస్తుందని కేంద్ర కమిటీ అధ్యక్షులు స్వర్గం పుల్లారావు అన్నారు. సోమవారం రాత్రి మంగళగిరి కోలనకొండ వద్ద నిర్మితమవుతున్న పద్మశాలి భవన్ వద్ద పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ మంగళగిరి బ్రాంచ్ ఆధ్వర్యంలో బ్రాంచ్ అధ్యక్షులు తాటిపాముల లక్ష్మీ పెరుమాళ్ళు ఆరుగురు పేద చేనేత కుటుంబాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు 1,56,000 వేల రూపాయలు ఖరీదు చేసే రెండు ల్యాప్‌టాప్‌లు, ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. పుల్లారావు మాట్లాడుతూ పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏ లక్ష్యంతో అయితే ఆవిర్భవించిందో ఆ లక్ష్యాన్ని కనుగుణంగా లక్ష్మీ పెరుమాళ్ళు పేద విద్యార్థులకు సహాయం చేయటం అభినందనీయమన్నారు. పిఐడబ్ల్యూఏ మంగళగిరి బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, బ్రాంచ్ ఉపాధ్యక్షులు గంజి రవీంద్రనాథ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ మంగళగిరి బ్రాంచ్ సభ్యులు నందం బాబురావు, జొన్నాదుల బిక్షారావ్, తాటిపాముల రవి తదితరులు పాల్గొన్నారు.



ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేస్తున్న అసోసియేషన్ నాయకులు

యాత్రికులకు అన్నదానం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి శివాలయం వద్ద గల శ్రీ పానకాల లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం మెట్ల మార్గం దగ్గర మంగళవారం శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావుతో పాటు అంగ ఉపేంద్ర వర్మ అన్న ప్రసాద వితరణలో పాల్గొని యాత్రికులకు భోజనాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళగిరి పానకాల స్వామి ఆలయ మెట్ల మార్గంలో సాగే ఈ అన్నదాన కార్యక్రమం భక్తుల సహకారంతో ఎలాంటి విరామం లేకుండా కొనసాగుతూనే ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యనమల నరసింహారావు, కర్నాటి సత్యనారాయణ, ఎన్ ప్రసాదు, దుంపల సొమ్ములు, యనమల నరసింహారావు, కర్నాటి సత్యనారాయణ, ఎన్.ప్రసాద్, దుంపల సోములు, వుద్ధంటి మురహరి రావు, పుప్పాల కోటేశ్వరరావు, శ్రీహరి, అన్నపురెడ్డి రామకృష్ణ, పెరుమాళ్ళ సుబ్రహ్మణ్యం, నంద్యాల గోపాలకృష్ణ, పంచాల శివన్నారాయణ, ముద్ర బోయిన శ్రీనివాసరావు, మారం మల్లికార్జునరావు, గండికోట రామారావు, కోదాడ శ్రీనివాసరావు, ఆకురాతి శంకరరావు, వీర రాఘవులు, భోజనపల్లి తాండవ, కగ్గా శ్రీనివాసరావు, పందేటి శ్రీనివాసరావు, ఆలూరి ఉమా మహేశ్వరరావు, ఆలపాటి రాధిక తదితరులు పాల్గొన్నారు.



శివాలయం సమీపంలో అన్నదాన చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

చెత్త సేకరణకు నూతన సామగ్రి అందజేత



ప్రారంభిస్తున్న సర్పంచ్ వెలగా సాంబశివరావు

ప్రజాశక్తి - చేబ్రోలు

ఇంటింటి చెత్త సేకరణలో భాగంగా అదనపు నూతన సామాగ్రిని పారిశుధ్య కార్మికులకు అందజేసినట్లు పంచాయతీ కార్యదర్శి ఎస్.కె.అబ్దుల్ అజీజ్ తెలిపారు. పంచాయతీ నుండి నూతనంగా ఏర్పాటు చేసిన వీటిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం ట్రై సైకిల్స్ , పుష్కార్ట్స్ , డస్ట్ బిన్ లను క్లాప్ మిత్రాలకు పంచాయతీ సర్పంచ్ వెలగా సాంబశివరావు అందజేశారు. సాంబశివరావు మాట్లాడుతూ గ్రామంలో ఘన వ్యర్థాల నిర్వహణలో భాగంగా ఇంటింటి చెత్త సేకరణ కోసం అదనంగా రెండు పుష్కాట్లు , రెండు ట్రైబ్ సైకిల్స్ , 8 తడి పొడి చెత్త సేకరణ డబ్బాలు కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. ఇంటి నుండి వెలువడే ఘన వ్యర్థాలు తడి పొడి హానికర చెత్తలను వేరువేరుగా తీసుకునేందుకు సిబ్బందికి అదనపు బండ్లు, సామాగ్రి అందించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం గ్రామాల్లో స్వచ్ఛతే లక్ష్యంగా ఏర్పాటుచేసిన స్వర్ణంధ్ర - స్వచ్ఛంద్ర కార్యక్రమం సాధన కోసం గ్రీన్ అంబాసిడర్లకు చెత్త సేకరణ సామాగ్రిని అందించడం జరిగిందని చెప్పారు . పంచాయతీ కార్యదర్శి అజిత్ మాట్లాడుతూ పరిశుభ్రత మరియు పచ్చదనం తో కూడిన ఆదర్శ గ్రామం ఏర్పాటు లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఇళ్ల నుండి లేదా దుకాణల నుండి వచ్చే వ్యర్థాలను ఎక్కాడా నేలపై వేయకుండా డస్ట్ బిన్ను లో వేసి పంచాయతీ సిబ్బందికి అందించాలని ప్రజలను కోరుతున్నామన్నారు.కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది , క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న దుర్గాప్రసాద్

క్రీడల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గుంటూరు

శ్రీచైతన్య జూనియర్ ఇంటర్ విద్యార్థినులు వివిధ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ చూపించారని కాలేజి ఎగ్జిక్యూటివ్ ఎజిఎం ఈమని దుర్గాప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయా విద్యార్థినులను అభించారు. యు. సత్యసహస్రదేవి ఈత పోటీల్లో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. వై.సహస్ర క్రికెట్‌లో అండర్ 15లో ఎంపిక అవటం, ఎ.సమంత టైక్వాండో, సిలబంలో నేషనల్ లెవల్‌లో ఎంపిక అయ్యిందన్నారు. విద్యతోపాటు ఇలాంటి క్రీడల్లో రాణించటం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో డీన్ కిషోర్, క్యాంపస్ ప్రిన్సిపాల్ సుబ్బారావు పాల్గొన్నారు.



దీక్షల్లో పాల్గొన్న నాయకులు

322వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

చట్టపరంగా తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 322 వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను నాయకులు కె. స్టీవెన్, సిహెచ్.ఃపిచ్చయ్య, షైక్ సుభాని, తుపాకులనాగేశ్వరావు, వై సాంబశివరావు, బి.అంకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యను ప్రభుత్వం పెద్ద మనసుతో పరిష్కరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. మంత్రి నారా లోకేష్ చొరవ చూపాలని దీక్షల్లోఊయఖ ఇమాంభి, ఎం శివకుమారి, వి.రిబ్కా, టి.దుర్గాభవాని కూర్చున్నారు. కార్యక్రమంలో ఎం.ఆశీర్వాదం, డి నాగేశ్వరావు, గురవయ్య, హగ్గయ్య, సూర్యప్రకాష్ పాల్గొన్నారు..



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

రేపు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభ

ప్రజాశక్తి- తాడేపల్లి

ఈనెల 23వ తేదీ గుంటూరు జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మహాసభలు మంగళగిరి సీఐటీయూ కార్యాలయంలో జరుగుతున్నాయని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు చెప్పారు. మంగళవారం తాడేపల్లి లోని మున్సిపల్ పారిశుధ్య కార్మికుల మచ్చర్ పాయింట్ల వద్ద ఆయన మాట్లాడారు. పారిశుద్ధ కార్మికుల తమహక్కుల కోసం ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. పారిశుధ్య కార్మికులకు ఇంతవరకు కొబ్బరి నూనె, చెప్పులు, సబ్బులు, రక్షణ పరికరాలు ఇవ్వకపోవడం చాలా అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. పరి శుద్ధి కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వనమా సతీష్, శ్రీను, కామాక్షి లక్ష్మీ, మేరీ, రాంబాబు, వనమా సతీష్ పాల్గొన్నారు.



గుంతలను చూపిస్తున్న సిపిఎం నాయకులు రాజేంద్రబాబు

రహదారిపై గుంతలను పూడ్చండి : సిపిఎం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని ప్రాతూరు గ్రామం పరిధిలోని గ్రామంలోకి వెళ్ళు రహదారిపై ఏర్పడిన పెద్దపెద్ద గుంతలను వెంటనే పూడ్చాలని సిపిఎం ప్రాతూరు గ్రామ శాఖ కార్యదర్శి డోకిపర్తి రాజేంద్రబాబు డిమాండ్ చేశారు. ఇటీవల అధికంగా వర్షాలు కురవడంతో గుంతలు ఏర్పడి, పాడైన ప్రాతూరు రహదారిని మంగళవారం సిపిఎం నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాజేంద్ర బాబు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ప్రాతూరు జిల్లా పరిషత్తు రోడ్డు పై భారీ వాహనాలు తిరగడంతో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయన్నారు. దీంతో ద్విచక్ర వాహనదారులు, ఆటోలు గుంతలలో పడి ప్రయాణికులకు గాయాలు అవుతున్నాయని, గుంతలను పూడ్చి, ప్రజలకు ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిహెచ్. డేవిడ్ రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నారాయణరెడ్డి

సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - గుంటూరు

గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కాలేజీలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. సదస్సులో ఎస్పీ కార్యాలయ సిఐ షేక్.నిశార్‌భాషా, నల్లపాడు ఎస్ఐ నారాయణరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ జి.రాజకిషోర్ పాల్గొని మాట్లాడారు. స్మార్ట్ వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ నేరాలు, మీడియా ఆంతరంగిక విషయాలు, వ్యక్తిగత డేటాను భద్రపరుచుకునే విధానం, జాగ్రత్తలు, ఫిర్యాదులు ఏవిధంగా చేయాలి తదితర విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ డాక్టర్ సిస్టర్ సంధ్య.టి, వైస్ ప్రిన్సిపాల్ ఆర్.షారోన్‌రోజ్, ఐ.ఆదిలక్ష్మి, బి.జాయిబ్ పాల్గొన్నారు.



భూములను పరిశీలిస్తున్న అధికారులు

ఎయిర్ పోర్ట్ భూముల్లో అధికారుల పరిశీలన

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జున సాగర్‌లో నూతన ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు మాచర్ల మండలం లోని నాగులవరం, పసువేముల గ్రామాల పరిధిలో ప్రతిపాదించిన భూములను ఎయిర్ పోర్ట్ ప్లానర్స్ అండ్ డిజైన్ కన్సల్టింగ్ ప్రయివేటు లిమిటెడ్ సీఈఓ విక్రమ్ కుమార్ మంగళవారం పరిశీలించారు. ఎయిర్ పోర్ట్ స్థలం వద్ద సాంకేతిక లక్షణాలు,గాలి దిశలు, ప్రతిపాదిత భూమి యొక్క స్వభావం, భూగర్భ జలాల స్థితి, విద్యుత్ సరఫరా, రోడ్ల దూరం, హైవే దూరం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మాచర్ల తాహశీల్దార్ కిరణ్ కుమార్, సర్వేయర్‌లు కె.వైరాజు, కసిన్యా నాయక్, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

నేడు త్రిపురనేని రామస్వామి పురస్కారాల సభ

ప్రజాశక్తి - గుంటూరు

కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి పురస్కారాల ప్రదాన సభ బుధవారం సాయంత్రం జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం బ్రాడీపేటలోని సిపిఎం కార్యాలయంలో సాయంత్రం ఐదు గంటలకు సాహితీ విమర్శకులు కవి డాక్టర్ కోహి కోటేశ్వరరావు రాజకీయ, సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లుకు 2020 సంవత్సరానికి గాను పురస్కారాలు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సభలో కేసు లక్ష్మణరావు అధ్యక్షోపన్యాసం చేస్తారని ప్రధాన వక్తలుగా సుప్రసిద్ధ సాహితీ విమర్శకులు జి.లక్ష్మీనరసయ్య, రిటైర్డ్ అయ్యే అధికారి పి.వి.,రమేష్, ముఖ్య అతిథులుగా నరసరావుపేట ఎంపీ లావు శ్రీకఅష్ణదేవరాయలు, మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, టిటిడి బోర్డు సభ్యులు జంగా కఅష్ణమూర్తి, డాక్టర్ మూకిరి సుధలు పాల్గొనే ఈ సభకు కవులు, కళాకారులు, సాహితీ మిత్రులు, అభిమానులు పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు.

బిల్లు కోసం వీధుల్లోకి వైద్యులు

- ఐఎంఏ పల్నాడు జిల్లా అధ్యక్షులు నాగోతు ప్రకాశరావు
- పెరిగిన హాస్పిటల్ నిర్వహణ ఖర్చులు.. పెరగని ఆరోగ్య శ్రీ సేవల ధరలు.. సకాలంలో రాని బిల్లులు..
- ప్రభుత్వం స్పందించాలని కోరుతూ పట్టణంలో ప్రయివేటు హాస్పిటల్ వైద్యుల ర్యాలీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పెరిగిన హాస్పిటల్ నిర్వహణ ఖర్చులు, ఆరోగ్య శ్రీ పరిధి లోని వ్యాధుల సంఖ్య పెరగని వైద్య సేవల ధరలు... సకాలంలో మంజూరు కానీ బిల్లులతో హాస్పిటల్ నిర్వహణ మరింత భారంగా ఉందని ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) పల్నాడు జిల్లా అధ్యక్షులు మదర్ థెరిస్సా మల్టీస్పెషా లిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ నాగోతు ప్రకాశరావు అన్నారు. ఆరోగ్య శ్రీ పథకం వైద్య సేవలు ధరలు పెంచాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బంది ప్లకార్డులు చేభూని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రకాశరావు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించకపోతే గురువారం చలో విజయవాడ చేపడతామని హెచ్చరించారు. 10 ఏళ్లలో సిబ్బంది వేతనాలు రెట్టింపు అయ్యాయని విద్యుత్ చార్జీలు, హాస్పటల్ నిర్వహణకు కావలసిన పరికరాల ధరలు 80 శాతం పెరిగినా వైద్య సేవలు ధరల్లో మార్పు లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 94 శాతం ప్రజలకు ఆరోగ్యశ్రీ కార్డులు కలిగి ఉన్నారని తద్వారా తమకు ఆశించిన ధరలు చెల్లించకపోయినా అంకిత భావంతో వైద్య సేవలు అందిస్తున్నా మన్నారు. అర్హులైన పేదలకు మాత్రమే ఆరోగ్యశ్రీ కార్డులు ఈహెచ్ఎస్ మంజూరు చేస్తే తమపై కొంత ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. శ్రీ దత్త మల్టీ స్పెషాలిటీ హస్పిటల్ అధినేత డాక్టర్ గార్లపాటి కృష్ణ కాంత్ మాట్లాడుతూ తమ నిరసనలో ఎటువంటి రాజకీయం లేదని కేవలం తమ ఆవేదన ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకే నిరసన చేపట్టామన్నారు. ఉన్నత చదువులు చదివి బ్యాంకుల నుండి కోట్ల రూపాయల రుణాలు పొంది హాస్పిటల్ స్థాపించి వాటిని చెల్లించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వైద్యులు ఎందరో ఉన్నారన్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖ వైద్యులు యలవర్తి వరబాబు, శాఖమూరి బాజీ బాబు, అనిరుద్ ఫణి భార్గవ్,చెరుకూరి ఫణి కుమార్, యనమదల శ్రీ హర్ష, గోనుగుంట్ల రామ్ కిషన్, పోలూరి శ్రీనివాసరెడ్డి, ముద్దం వివేకానంద రెడ్డి, పి.వంశీనాథ్ రెడ్డి, కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ప్రయివేటు వైద్యులు

నీటి పథకాల వివరాలు సమర్పించాలి

ప్రజాశక్తి - గుంటూరు

జిల్లాలో రక్షిత నీటిపథకాల వివరాలను పూర్తి స్థాయిలో సమర్పించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా విభాగం, డిఆర్‌డిఎ కార్యక్రమాలపై మంగళవారం సమీక్షించిన కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నీటి పథకం వసతులు, ఫిల్టర్ రకము, ఎన్ని ఆవాసాలకు సరఫరా చేస్తున్నది, పథకం వివరాలను సవివరంగా సమర్పించాలని చెప్పారు. జిల్లాలోని 234 నీటి పథకాల వారీగా డేటాను అందించాలని, నీటి పథకాలు శుభ్రపరిచిన తేదీలు, శుభ్రపరిచే విధానాన్ని కూడా పొందుపరచాలన్నారు. జిల్లా పరిషత్ నుండి తాగునీటికి చేస్తున్న విషయాన్ని మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో వాటర్‌గ్రిడ్ ఏర్పాటు కార్యాచరణను సమర్పించాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. పరిశుభ్రమైన గ్రామాలు లక్ష్యంగా గ్రామ పంచాయతీలు పనిచేయాలని, చెత్త నుండి సంపద సృష్టించే కేంద్రాలు మరింత సమర్ధవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. డిఆర్‌డిఎ కింద బ్యాంక్ లింకేజి, ఉన్నతి విభాగాల్లో ప్రగతి రావాలన్నారు. నూతన యూనిట్లను నెలకొల్పడంలో దృష్టి కేంద్రీకరించాలని, మహిళలను పారిశ్రామిక రంగంలో ముందంజ వేయుటకు మరింత ప్రోత్సాహం ఇవ్వాలని ఆదేశించారు. జెడ్పీ సిఇఒ వి.జ్యోతిబసు మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం కింద వివిధ పనులను చేపడుతున్నామని వివరించారు. డిపిఒ బి.వి.నాగసాయికుమార్ మాట్లాడుతూ జిల్లాలో చెత్త నుండి సంపద సృష్టి కేంద్రాలు 216 ఉండగా వాటిలో 214 కేంద్రాలు పని చేస్తున్నాయని చెప్పారు. ప్లాస్టిక్ వేస్ట్‌మేనేజ్మెంట్ యూనిట్లను ఆరు ప్రదేశాల్లో ఏర్పాటుకు ప్రతిపాదనలు న్నాయని తెలిపారు. డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ టి.విజయలక్ష్మి మాట్లాడుతూ జీవనోపాధులపై ఎక్కువ దృష్టి సారిస్తున్నామని, కొన్ని రైల్వే స్టేషన్‌లలో దుకాణాలు ఏర్పాటు చేశామని చెప్పారు. పొన్నూరులో చిరు ధాన్యాల క్లస్టర్ ఏర్పాటు చేశామని, తాడికొండ ప్రాంతంలో పచ్చళ్ళ తయారీకి కామన్ ఫెసిలిటీ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించామని అన్నారు. మునగ పంటను ఐదు ప్రాంతాల్లో సాగు చేయుటకు కార్యాచరణ రూపొందించామని వివరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలి : యుటిఎఫ్



డీఈవోకు వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - గుంటూరు

జిల్లాలోని 1, 2 కేటగిరీల్లోని ప్రాంతాల్లోని పాఠశాలలకు, ఉన్నత పాఠశాలలకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు యు.రాజశేఖర్‌రావు, ఎం.కళాధర్ కోరారు. ఈ మేరకు డీఈవో సి.వి.రేణుకకు యుటిఎఫ్ నాయకులు మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీఎస్సీ వారికి ఖాళీలు చూపకపోవటం వల్ల కేటగిరీ 1, 2 హైస్కూల్స్‌లోని విద్యార్థులకు నష్టం జరుగుతోందని, ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపుతోందని చెప్పారు. వీటితోపాటు కార్యాలయంలో దీర్ఘకాలంగా ఉన్న వ్యక్తిగత సమస్యలను పరిష్కరించాలని కోరారు. డీఈవో స్పందిస్తూ ఫైళ్ల జాప్యం లేకుండా చూస్తామని, పై అధికారుల సూచనలతో త్వరలో టీచర్ల సర్దుబాటు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు సిహెచ్. ఆదినారాయణ, ఎం.గోవిందు, బి.ప్రసాద్, ఆడిట్ కమిటీ సభ్యులు కె.ప్రేమ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు జబీబుల్లా పాల్గొన్నారు.

కరువు భత్యం ఉత్తర్వులు సవరించాలి : యుటిఎఫ్

ప్రభుత్వం విడుదల చేసిన కరువు భత్యం ఉత్తర్వులను వెంటనే సవరించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్‌రావు, ఎం.కళాధర్ ఒక ప్రకటనలో కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మొదటి డిఎ ఉత్తర్వులు ఉద్యోగులను వెన్నుపోటు పొడిచేదిగా ఉందని, 21 నెలలుగా అణచి పెట్టబడిన 4 విడతల కరువు భత్యంలో ఒక్క విడత ఇవ్వడానికి సిఎం స్థాయిలో చర్చించినా ఉద్యోగుల నోట్లో మట్టి కొట్టినట్టు ఎరియర్ మొత్తం రిటైర్మెంట్ తరువాత చెల్లింపు చేస్తాం అని ఉత్తర్వులు ఇవ్వడం దారుణమని పేర్కొన్నారు.

సుందరయ్యనగర్‌లో డ్రగ్స్ దిష్టిబొమ్మ దహనం

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక 41వ వార్డు, పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లో దీపావళి సందర్భంగా మద్యం, డ్రగ్స్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కాలనీ కార్యదర్శి జి. లూదర్‌పాల్ మాట్లాడుతూ మద్యం, మత్తు పానీయాల మీద, డ్రగ్స్, గంజాయిల మీద పోరాడి యువతను కాపాడాల్సి కాపాడుకోవాలన్నారు. మద్యం, డ్రగ్స్ మహమ్మారిపై పోరాటానికి ప్రతినబూనాలన్నారు. నికల్సన్ మాట్లాడుతూ మహిళలపై దాడులకూ మద్యం కారణం అవుతుందన్నారు. ఖాశీం షహీద్, షేక్ మస్తాన్‌వలి, నాయకులు లక్ష్మణ్, సత్యనారాయణ, మాబు తదితరులు పాల్గొన్నారు.



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న ఇరు సంస్థల ప్రతినిధులు

ఐఐసిటితో చిప్స్ కాలేజి ఒప్పందం

ప్రజాశక్తి - గుంటూరు

చేబ్రోలు ఫార్మసీ కాలేజి , భారత ప్రభుత్వ పరిశోధనా సంస్థ సిఎస్ఐఆర్‌ా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసిటి) హైదరాబాద్ మధ్య ఒప్పందం కుదిరింది.విద్య, పరిశోధన, శిక్షణ, పరిశ్రమ అనుసంధాన రంగాలలో పరస్పర సహకారం కోసం ఈ ఒప్పందం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సూర్యదేవర విద్యాధర తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా రెండు సంస్థల మధ్య శాస్త్రీయ, సాంకేతిక విజ్ఞానం మార్పిడి జరుగుతుందన్నారు. ఔషధ శాస్త్రం, బయో టెక్నాలజీ, కెమికల్ సైన్సెస్, డ్రగ్ డెవలప్‌మెంట్ వంటి రంగాలల్లో సంయుక్తంగా ప్రయోగాత్మక ప్రాజెక్టులు, వర్క్‌షాప్‌లు, ఇంటర్న్‌షిప్‌లు నిర్వహించేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు. అలాగే విద్యార్థులకు పరిశోధనలో నైపుణ్యం పెంపొందించేందుకు అధ్యాపకులకు పరిశోధన ఆధారిత బోధనలో మద్దతు, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణా కార్యక్రమాలు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సంయుక్త పరిశోధన, ప్రత్యక్ష ఇండస్ట్రియల్ విజిట్లు, ఫీల్డ్ ట్రైనింగ్, ఇంటర్న్‌షిప్‌కు మెరుగైన అవకాశాలు కల్పించే వీలు కలుగుతుందన్నారు. సిఎస్ఐర్ ఐఐసిటితో ఒప్పందం కుదుర్చుకున్న ప్రథమ ఫార్మసీ కాలేజి అని, ఇది కళాశాలకు గర్వకారణం అన్నారు. సిఎస్ఐఆర్‌ాఐఐసిటి డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ చిప్స్ వంటి ఉన్నత విద్యా ప్రమాణాలను పాటించే విద్యా సంస్థలతో భాగస్వామ్యం ద్వారా పరిశోధనాపరమైన ఆవిష్కరణలను ప్రోత్సహించ గలుగుతామని అన్నారు.